

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 22 జూన్ 2024 14 పేజీలు



## సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా ?

- కాంగ్రెస్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్
- సింగరేణిని ప్రైవేటీకరించి దివాళా తీయించింది కేసీఆరే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2 లో



### చొప్పదండి ఎమ్మెల్యే
## సతీమణి ఆత్మహత్య

**సూర్య కొడిమ్యాల**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. హైదారాబాద్ అల్వాల్ లోని ఆమె ఇంట్లో గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న తరువాత ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే రూపాదేవి మృతి చెందారు అని వైద్యులు తెలిపారు.చొప్పదండి నియోజక వర్గం లో ఉన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య సూసైడ్ సమాచారం ను విని ఒక్క సారి షాక్ కు గురైయ్యారు.దీంతో వెంటనే హుటాహుటీన హైదారాబాద్ కు బయలు దేరి ఆసుపత్రికి చేరుకున్నారు. భార్య మృతదేహన్ని చూసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తట్టుకోలేక ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయారు.ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రి కి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన తరువాత మృతదేహన్ని వారి ఇంటికి తరలించారు.



అనతరం అంత్యక్రియలు పూర్తి చేశారు. అనారోగ్య కారణాల వల్లనే రూపాదేవి ఆత్మహత్య చేసు కున్నట్లు తెలుస్తోంది.తీవ్ర కడుపు నొప్పి సమస్యతొ కొంత కాలంగా బాద పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.రెండు రోజులుగా (మిగతా 2లో)

## సిరిసిల్ల అర్బన్ బ్యాంకును మొదటి స్థానంలో నిలపాలి

### - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకును రాష్ట్రంలోని సహకార బ్యాంకులన్నింటిలో మొదటి స్థానంలో నిరపాలని సిరిసిల్ల ఎమ్మెల్యే,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు నిచ్చారు. సిరిసిల్ల (మిగతా 2లో)








## అంగారిక టౌన్ షిప్‌లో మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయండి..

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో...





### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా
## పకడ్బందీ చర్యలు

2 లో

సూర్య రాజన్న సిరిసిల్ల

- వారానికి రెండు రోజులు డ్రై డే
- వివిధ శాఖల అధికారులతో సమీక్షలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

# సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా? అంటూ కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీబీఐ విచారణ జరిపితే గత ప్రభుత్వ నిర్వాకాలతోపాటు సింగరేణి దుస్థితికి కారకులెవరో తేలిపోతుందన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన తరువాత కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మళ్లీ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరణ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు కరీంనగర్ లోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. ప్రధాని నరేంద్రమోదీ క్రుషి వల్లే ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నం. 2014లో ఐక్య రాజ్యసమితిలో మోదీ మాట్లాడుతూ యోగా దినోత్సవాన్ని అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రతిపాదించడంవల్లే గత పదేళ్లుగా జూన్21 రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు. సింగరేణిపై తప్పుడు ప్రచారం. ప్రజలను అయో మయం చేసే కుట్ర. మోదీ రామగుండం వచ్చి సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సింగరేణిలో కేంద్రానిది 49 శాతం వాటా మాత్రమే. రాష్ట్రానిది 51 శాతం ఉంది. అట్లాంటప్పుడు రాష్ట్ర అనుమతి లేకుండా సింగరేణి ప్రైవేటీకరించడం ఎట్లా సాధ్యం? సింగరేణి ఈ దుస్థితికి రావడానికి ప్రధాన కారణం నాటి సీఎం బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. తాడిచర్లలో ఏపీ జెన్ కోకు ఇస్తే... కేసీఆర్ ప్రభుత్వం ప్రైవేట్ వాళ్లకు అప్పగించింది నిజం కాదా? సింగరేణిని పూర్తిగా ప్రైవేటీకరించిందే కేసీఆర్. ఆయన మూర?త్వపు ఆలోచనవల్ల సింగరేణిని పూర్తిగా దెబ్బతీశారు. తన కుటుంబానికి ఏటీఎంగా మార్చుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే... సింగరేణి కార్మికుల పట్ల ప్రేమ ఉంటే గతంలో కేసీఆర్ చేసిన అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ము మీకుందా? నిన్న ఓ టీవీ ఛానల్ చర్చలో బీజేపీ ఎస్సీ మోర్చా నేత ఎస్.కుమార్ సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా? అని ప్రశ్నిస్తే... కాంగ్రెస్ నేత మాట్లాడుతూ తప్పనిసరిగా సింగరేణిపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాస్తామని చెప్పారు. ఆ మాటకు కట్టుబడి లేఖ రాసే దమ్ముందా? అని ప్రశ్నించారు.

# సిరిసిల్ల అర్బన్ బ్యాంకును మొదటి స్థానంలో నిలపాలి

*(మొదటి పేజి తరువాయి)*

అర్బన్ బ్యాంకుకు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ అభినందన సభ శుక్రవారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపం లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ నూతన పాలకవర్గ సభ్యులను అభినం దించి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పట్లో ఎన్నికలు ఏవి లేనందున అభివృద్ధి విషయంలో కలిసిమెలిసి పనిచేయాలని అన్నారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధికి అధికార పార్టీ సహాయం తీసుకోవాలని పాలకవర్గానికి సూచించారు. తమ పార్టీ అధికారంలో లేకపోయి నప్పటికీ అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి తాను చేయ ¸గలిగినంత సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాంకు అభివృద్ధి చెందాలంటే నూతన డిపాజిట్ లు రావాలని,ఆ దిశగా కొత్త పాలకవర్గం కృషి చేయాలన్నారు. సిరిసిల్లలోని మరో సహకార విద్యుత్ సంస్థ సెస్ తరపున అర్బన్ బ్యాంకులో ఎకౌంటు తీసి డిపాజిట్లు చేయడం ద్వారా బ్యాంకు బలపడేందుకు సహకరించాలని సంస్థ అధ్యక్షులు చిక్కాల రామారావును కోరారు. బ్యాంకు మనుగడ కోసం ఖాతాదారులందరూ సహకరించాలన్న కేటీఆర్, బ్యాంకు నుండి రుణాలు తీసుకొని బకాయి పడ్డవారు వెంటనే చెల్లించాలని అన్నారు. అంతకు ముందు అర్బన్ బ్యాంక్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన రాపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అర్బన్ బ్యాంకు అభివృద్ధి కోసం నూతన పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా సభ్యులకు డివిడెంట్ రాలేదన్న ఆయన, మరో 15 రోజుల్లో బ్యాంకు సభ్యులందరికీ డివిడెంట్ ఇచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. తమ పైన నమ్మకంతో బ్యాంకు పాలకవర్గ పగ్గాలు అప్పగించినందుకు సభ్యులకు ఖాతాదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ అభినందన సభకు పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి అధ్యక్షత వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందమ్ కళ, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, నూతన పాలకవర్గంతో పాటు బ్యాంకు వినియోగదారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగారిక టౌన్ షిప్ లో మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయండి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం సుభాష్ నగర్లో ఏర్పాటు చేసిన అంగారిక టౌన్ షిప్ లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అంగారిక టౌన్ షిప్ స్థితిగతులపై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సుడా, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అంగారిక టౌన్షిప్ లో వేలం వేసిన ప్లాంట్లకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ప్లాట్లు ఎన్ని.. ఎన్ని వేలం వేశారు.. వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్, మిగిలి ఉన్న ప్లాట్ల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగారిక టౌన్షిప్ లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగారికా టౌన్షిప్ లో విద్యుత్తు, సీసీ రోడ్లు ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. జాప్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ పనులు పూర్తయిన తర్వాత మిగిలిపోయిన ప్లాట్లకు సంబంధించిన వేలం అంశంపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ప్లాంట్లకు సంబంధించిన అన్ని వివరాలను అధికారులు సిద్ధం చేసి ఉంచుకోవాలని ఆదేశించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యాన్ని వీడాలని సూచించారు. ప్లాట్ లకు సంబంధించిన ఆదాయం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ఖర్చులు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, తిమ్మాపూర్ తహసీల్దార్ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపడుతున్న చర్యలపై జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల ఉన్నతాధికారులతో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు ప్రణాళిక చేయాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, ప్రతి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా మంగళ, శుక్రవారాల్లో డ్రై డే గా పాటించాలని సూచించారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణకు మందులు స్ప్రే చేయాలని, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రార్థన సమయంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు, నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని, వారు తమ ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పేలా చూడాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గత ఏడాది సీజనల్ వ్యాధులు ఎక్కడ ప్రబలాయో ఆయా చోట్ల ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని మందులు అందుబాటులో ఉంచాలని, రక్తం, ప్లేట్లెట్ నిల్వలు ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు సమన్వయంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ వీర బుచ్చయ్య, డీఎంహెచ్ఓ సుమన్ మోహన్ రావు, డీఈఓ రమేష్ కుమార్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, ఇంట్రా ఈఈ జానకి, మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ వినోద్ కుమార్, మైనారిటీ కార్యాలయ ఓఎస్డీ సర్వర్ మియా, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే సతీమణి ఆత్మహత్య

*(మొదటి పేజి తరువాయి)*

స్కూల్ సెలవు తీసుకుని ఇంట్లోనే ఉన్నారు.పోలీసులు కుటుంబ సభ్యుల స్టేట్ మెంట్ రికార్డు చేశారు.

**-సూసైడ్ కు ముందు ఎమ్మెల్యే కు కాల్ చేసిన భార్య రూపాదేవి...**

తన సూసైడ్ సమాచారం ను స్వయంగా రూపాదేవి ఎమ్మెల్యే కు తెలియజేసారు. దీంతో ఒక్కసారిగా షాక్ కు గురైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హుటాహుటీన హైదారాబాద్ కు తరలి వెళ్ళారు.ఎమ్మెల్యే దంపతులు ప్రేమ వివాహం చేసుకున్నారు వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రూపాదేవి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య అకాల మరణం సమాచారం ను తెలుసుకున్న కొడిమ్యాల మండలం తో పాటు చొప్పదండి నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుచరులు రూపాదేవి ని చివరి సారిగా చూడటానికి హైదారాబాద్ తరలి వెళ్ళారు. దీంతో చొప్పదండి నియోజక వర్గంలో శోక సముద్రంలా మారింది.

## పోలీస్ ఎక్సైజ్ అధికారుల సమన్వయ సమావేశం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా పోలీస్, ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమా వేశం జిల్లా ఎక్సైజ్ సూపరి ంటెంట్ సత్యనారాయణ, జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలోని గుడుంబా తయారీ దారులను, అమ్మకం దారులను, సరఫరాదారులను ఉపేక్షించేది లేదని ఎవరైనా నేరం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సారా తయారీదారులకు, సారా తయారీకి ఉప యోగించే బెల్లం, పట్టిక అమ్మే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎవరైనా నిబం ధనలు ఉల్లంఘిస్తే పీడీ చట్టం కింద అరెస్టు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సర్వేశ్వరరావు, ధర్మపురి ఇన్స్పెక్టర్ మహేందర్ సింగ్, డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ రాజమౌళి, జగిత్యాల పోలీస్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, జగిత్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, మల్యాల సిఐ రవి, ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి పోలీస్,ఎక్సైజ్ ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల దోపిడిని అరికట్టాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్.**

**సూర్య మెట్పల్లి:-**



పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా విద్య దోపిడీకి పాల్పడుతూ అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాయన పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు వివిధ విద్య బోధనల పేరుట విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని పాఠశాలలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, షూస్, అధిక ధరలకు అమ్ముతూ అధికంగా దోసుకుంటున్నారని. ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధోనీకేల నవీన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేట విజయ్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలిగోట శ్రీకాంత్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు నూనె క్రాంతి కిరణ్ ,పాల్గొన్నారు

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం లోని ఆరెపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని తన రచనలతో ఎండగట్టి, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం దశాబ్దాల తరబడి కృషిచేసి, స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్. వారి వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెపల్లిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బెజ్జంకి నితిన్, ఉపాధ్యాయుడు మ్యాన పవన్ కుమార్, కామేర శాంతి, కవిత, తదితరులు పాల్గొన్నారు



# మరింత కష్టపడి పని చేయండి..

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**– డీఆర్డీఏ అధికారులకు అభినందన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బ్యాంకు లింకేజీ లో రాష్ట్రంలోనే జిల్లాకు ప్రథమ స్థానం రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లాలో మరింత కష్టపడి పని చేయాలని డిఆర్డిఏ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో డిఆర్డిఏ అధికారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా



కలిశారు. బ్యాంకు లింకేజీ లో ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా అవార్డును కలెక్టర్ ను అందజేశారు. ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా డిఆర్డిఏ అధికారులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా డీఆర్డిఏ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ముందు ముందు మరింత కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. బ్యాంకు లింకేజీ లో కరీంనగర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డిఓ శ్రీధర్, అదనపు డీఆర్డిఓ సునీత, డిపిఎం బ్యాంకింగ్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**– కలెక్టరేట్లో గ్రంథాలయం ప్రారంభం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ పక్కన ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు న్యూస్ పేపర్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. కలెక్టరేట్, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మికిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**– రూపాదేవి పార్థివ దేహానికి ఘనంగా నివాళి**

**సూర్య ధర్మపురి**



చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యంను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ప్రముఖులతో కలిసి పరామర్శించారు. గురువారం రాత్రి సత్యం సతీమణి రూపాదేవి మృతి చెందగా విషయం తెలుసుకున్న లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సుడా ఛైర్మెన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, హైదరాబాద్ అల్వాల్ లోని వారి నివాసంలో రుపాదేవి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే సత్యంను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కల్వర్ట్ ముసివేత......

**– పట్టించుకోని ఆర్&బి అధికారులు**

**సూర్య చిగురుమామిడి**



మండలంలోని సుందరగిరి గ్రామంలో హెచ్ పి పెట్రోల్ పంపు ముందు ఉన్న కల్వర్ట్ ను పూర్తిగా ముయడాముతో కరీంనగర్ నుండి హుస్నాబాద్కు వెళ్లే ప్రధాన రహదారికి గండి పడే అవకాశం ఉన్నందున రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం లో వచ్చే వరదల వల్ల పంటలకు నష్టం వాటిల్లి అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి అధికారులు వెంటనే కల్వర్టు మరమ్మతులు చేపించాలని రైతులు కోరుతున్నారు

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**సూర్య చిగురు మామిడి**



హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చిగురు మామిడి మండల కేంద్రంలోని లంబాడి పల్లె గ్రామంలో ఇటీవల మరణించిన గడ్డం రాజయ్య కుటుంబాన్ని మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి రాజిరెడ్డి కాటం హనుమంత రెడ్డి బండారుపల్లి రమేష్ చంద్రబోయిన శ్రీనివాస్ మంద లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని కేశవ నిలయంలో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సూక్ష్మవ్యాయం, ఆసనములు, ప్రాణాయామం వంటి యోగా సాధన కార్యక్రమాలు నిర్వహించారు. యోగ చేయడం వలన ప్రయోజనాలు ఆరోగ్య విషయాలు, మానసిక దృఢత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సహ సంఘచాలక్ మాన్య శ్రీ యెలగందుల సత్యం జీ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ భానుజి, మాధవ సేవ సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ కామారపు ప్రసాద్, సమితి సభ్యులు ,నగర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## 102 కొబ్బరికాయల మొక్కు తీర్చుకున్న బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆల్లెంకి సంతోష్ రాజ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ బారీ మెజారిటీతో గెలవాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆల్లంకి సంతోష్ రాజ్ కరీంనగర్ పట్టణం ప్రకాశం గంజ్ లోని వినాయక స్వామి వద్ద 102 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గంజ్ లోని వినాయక దేవాలయాన్ని సందర్శించి , ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంలోనే ఆ ల్లంకి సంతోష్ రాజ్ తన 102 కొబ్బరికాయల మొక్కు ను కూడా తీర్చుకొని , బండి సంజయ్ కుమార్ పై తన అభిమానాన్ని చాటుకున్నారు.

## యోగాతో జీవన విధానం మారుతుంది

**– తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**సూర్య తిమ్మాపూర్**



ప్రతీ రోజు యోగా చేస్తే ఆరోగ్య పరంగా జీవన విధానంలో మార్పు ఉంటుందని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా శుక్రవారం కొత్తపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో శిక్షకులు కందుకూరి నరేందర్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. భారతీయ వారసత్వ సంపదైనటువంటి యోగా కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం ప్రధాని మోదీ కే సాధ్యమయిందని శిక్షకులు నరేందర్ అన్నారు. భారతీయులే కాకుండా యోగా ను ఆస్వాదించే ప్రతీ ఒక్కరూ మోదీ కి రుణపడి ఉండాలని అన్నారు. ప్రతీ రోజు ఆచరించుకు నేటువంటి ప్రాణయామం,అనులోమ విలోమ ప్రక్రియ,కపాలభాతి, సూర్యనమస్కారం,ధ్యానం తో పాటుగా శవాసనం లాంటి యోగాసానాలను శిక్షకులు నేర్పించారు. మాజీ ఎంపీటీసి కడార్ల రవీందర్ త్రిభువన,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్ కుమార్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైయం అధ్యక్షులు గడ్డం అరుణ్,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు వెలుగు మధు,మధుకర్ రెడ్డి,గట్టు రాజు, కోరెం లక్ష్మణ్,ఒడ్నాల రాములు,ఇనుకొండ నర్సింహారెడ్డి, నోముల శ్రీనివాస్ గౌడ్,ఇనుకొండ మాధవరెడ్డి,నోముల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన్నెంపల్లిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్ ఆర్ ఈజిఎస్ వచర్స్, తొ టీచర్ మహేందర్ చే యోగ, ధ్యానం చేయించడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్, నాయకు లు రావుల శ్రీనివాస్ గౌడ్, ఎన్ ఆర్ ఈజీఎస్ జె ఇ హరీష్ వారు మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ యోగ దినోత్సవము సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ యోగ వల్ల ఆరోగ్యంబాగా ఉంటుంది, యోగ వల్ల ఉపయోగాలు.. ఆరోగ్యానికి యోగ ఆసనాలు వేయాలి, ప్రొద్దున చేసిన యోగా, దేవుడికిచేసిన పూజలు, పెద్దలకు చేసిన సేవలు, ఇతరులకు వేసిన సాయం ఎప్పటికీ వృధా పోవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సురేష్, కోలకాని శేఖర్, కోలకాని మల్లయ్య, పార్నంది రాజయ్య, గోదార కనుకయ్య, తునికి ఓదెలు, పార్నంది మల్లయ్య, బినపల్లి రాజయ్య, సిర్ర లస్మయ్య, దప్పు నర్సయ్య, తదితరులు పాలుగోన్నారు..

## వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో గల వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో శుక్రవారం రోజున జాతీయ సేవా పథకం (Nss)ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రస్తుత జీవన శైలిలో యోగా అండ్ మెడిటేషన్ యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని ,అలవర్చుకోవడం ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్ బి రామ్మోహన్ రెడ్డి విద్యార్థులచే పలు యోగ ఆసనాలు వేయించారు చివరగా కార్యక్రమాన్ని మెడిటేషన్ తో ముగించారు . ఈ కార్యక్రమానికి కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్లు వి వినోద్ ,సిహెచ్ ప్రకాష్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ సాయినాథ్ ,ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ కు చెందిన స్టేట్ టీచర్స్ కోఆర్డినేటర్ జి.అరుణ్ కుమార్ ,డిస్టిక్ టీచర్స్ కోఆర్డినేటర్ జే.రాజు ,వివిధ విభాగదిపతులు ,అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమ నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంతర్జాతీయ యోగ దినొత్సవం సందర్బంగా కరీంనగర్ కమిషనరేట్ పోలీ స్ పరేడ్ గ్రౌండ్ నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవా రంనాడు కరీంనగర్ పోలీసులు యోగ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 100 మంది పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యోగ చేయడం వలన కలిగే ప్రయోజనాలను సిబ్బందికి తెలిపారు. మానసికంగా వుండే ఒత్తిళ్లను అధిగమించి, ఆరోగ్యంగా ఉండేందుకు యోగాసనాలు ఎంతో దోహదపడ తాయన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగం నిర్వహించాలంటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా అవసరమన్నారు. కావున సిబ్బంది అందరూ యోగా ను ఈ ఒక్క రోజు మాత్రమే చేయడం కాకుండా ప్రతిరోజు దినచర్యలో భాగంగా చేర్చుకుని సాధన చేయాలని , అందువల్ల మానసికంగా వుండే ఒత్తిళ్లను అధిగమించి, మానసిక ఆరోగ్యం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లైన రజినీకాంత్, కుమారస్వామి , శ్రీధర్ రెడ్డి , సురేష్ లు, ఆర్ట్ అఫ్ లివింగ్ సంస్థ కు చెందిన గంగిశెట్టి అరుణ్ కుమార్, రాజు , సరస్వతి , మరియు కరీంనగర్ జిల్లా బాడీ బిల్డింగ్ సెక్రెటరీ శ్రీపతి దామోదర్లతో ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఫిర్యాదు పట్ల స్పందిస్తాం

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు. - గంజాయి రవాణా, విక్రయాలపై పూర్తిస్థాయిలో నిఘా.**

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:** జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్య%శీ% అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎస్పి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవన్నారు. విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళలు రక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోకిరిల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు షీ టీమ్ పనిచేస్తుంది. మహిళల రక్షణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. షీ టీం ఫోన్ నెంబర్( 8712670783) తెలిసేలా ఏర్పాటు చేశామన్నారు. ఆకతాయిలా వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు విద్యార్థినిలు నిర్భయంగా ముందుకు రావాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికపై పోలీస్ స్టేషన్ల వారీగా నిరంతరగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ నేరాలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం అన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణాపై పటిష్ట నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి బారిన పడిన యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలి అన్నారు. సైబర్ నేరస్తులు కొత్త విధానాలు కొత్త మార్గాలను అనుసరిస్తూ ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తున్నారు వాటినీ అరికట్టేందుకు ప్రజలకు సైబర్ నేరాల



నియంత్రణకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో అనుమతి లేకుండా ఫైనాన్స్ లు నిర్వహించిన ,సామాన్యుల నుంచి అధిక వడ్డీ వసూలు చేసిన చట్టపరమైన చర్యలకు వెళ్తాం. వడ్డీ వ్యాపారులు వేధిస్తే బాధితులు నేరుగా సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.జిల్లా నుంచి గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలనీ, ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల వినతి

**సూర్య జగిత్యాల**



నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సు ఉద్యో గులు శుక్రవారం జగిత్యాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలు పరిష్క రించాలని వినతి పత్రం అంద ేజేశారు. సుమారు 4000 మంది ఉద్యోగులు జీవో 510 లో చేర్చక పోవడం వల్ల పనికి తగిన వేతనాలు పొందక ఆర్థికంగా నష్ట పోతున్నాం అని ,సమస్యను ప్రభుత్వం దృష్యకి తీసుకెళ్ళి పరిష్కరించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం లో కోరారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

## శ్రీవాణి విద్యాలయంలో సంగీతం, యోగ దినోత్సవ వేడుకలు

**సూర్య ధర్మపురి:**



మండల కేంద్రంలోని శ్రీ వాణి విద్యా లయంలో సంగీతం, యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిఒచారు. అంతర్జాతీయ యోగ, అంత ర్జాతీయ సంగీత దినోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం శ్రీవాణి విద్యాలయంలో విద్యార్థులకు వాటిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ధర్మపురికి చెందిన స్థానిక గాత్ర విద్వాంసులు కొరిడే నరహరి శర్మ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డోలు విద్వాంసులు తంబత్క సురేష్, స్థానిక యోగ సాధకులు గొల్లపల్లి సుమలతలు పాల్గొని సంగీతము, యోగ ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ యోగాసనాలు వేసి పిల్లలకు అవగాహన కల్పించారు. పాఠశాల యాజమాన్యం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ సంగనభట్ల సంతోషి, డైరెక్టర్ సంగనభట్ల దినేష్, తోట శంకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటేశ్వరస్వామి ని దర్శించుకున్న కొప్పుల ఈశ్వర్

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొప్పుల ఈశ్వర్ ను శాలువా తో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం మొకట్రావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మహిళా విభాగం మండల ప్రచార కార్యదర్శి మేకల రాజేశ్వరి నూతన గృహప్రవేశానికి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనమల్ల లక్ష్మి,ఎంపిటిసి మూగల రాజేశ్వరి సత్యం,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,చల్లూరి రామచంద్రం గౌడ్, కుమ్మరి వెంకటేష్, రామిళ్ల సనీల్, నక్క రవితేజ, గాధం భాస్కర్,కూనమల్ల లింగయ్య ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయిలోని అక్షర ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులచే యోగ ఆసనాలు, ప్రాణాయామం చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి మాట్లాడుతూ,నిత్యయోగ సాధన వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి పెంపొందుతాయని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు. పిఈటి మహేశ్ పాల్గొన్నారు.



## అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ

**సూర్య జగిత్యాల**



మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో జగిత్యాల సమీకృత కార్యాలయాల సమూహంలో అంగన్వాడి టీచర్లకు శుక్రవారం జాతీయ నూతన విద్యా విధాన అనుసరించి తయారుచేసిన మూల్యాంకన పుస్తకాలపై సంపూర్ణ అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్ర నిర్వహణ, టీచర్ ఆయా కర్తవ్యాలు, బడిబాట కార్యక్రమం, పూర్వ ప్రాథమిక విద్య కొత్త విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అంగన్వాడి విద్యార్థులకు మానసిక, శారీరక అభివృద్ధి కొరకు రూపొందించిన విద్యా విధానాన్ని పాటిస్తూ రూపొందించిన సిలబస్ అనగా సృజనాత్మకత, భాషా పరిచయం, ఆటలు, పాటలు, సంభాషణ, శాస్త్రీయ పరిజ్ఞానం, మొదలగు విషయాలపై అంగన్వాడి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అనేది ఎంతో ప్రాధాన్యంతో కూడిందని అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో విద్యా ఆటలు పాటలతో పాటు సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందన్నారు. మంచి నైపుణ్యంతో కూడిన విద్య బోదన తో అంగన్వాడి పిల్లల భవిష్యత్తును పునాది వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి వాణి శ్రీ , కలెక్టర్ కార్యాలయం ఏవో హన్మంతరావు సిడిపివోలు వీర లక్ష్మి , నరసింగ రాణి , తిరుమల దేవి ,జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్ ,సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు , పోషణ్ అభియాన్ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యాలయంలో ప్రపంచ యోగ దినోత్సవం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రావ ం శ్రీ సరస్వతీ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రోజు ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరిఒచుకుని విద్యార్థులకు యోగా,మేరిటేషన్ క్లాస్ లను నిర్వహి ఒచారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎదులాపురాం దయాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగా అనేది ఒక సరళమైన ప్రక్రియ అని నిత్యం యోగా చేయటం వలన మనస్సు శరీరం ఏకమై ఆరోగ్యమైన జీవితం సాదించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎదులాపురం పద్మశ్రీ, ఉపాద్యాయులు శ్రీ వేద, సుప్రియ, లావణ్య,రింకీ,మమత,ం ్మ్య,సోని,సునీత,రోజా,దివ్య లు విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ అవకతవకల వ్యవహారంపై ప్రధాని మోడీ స్పందించకపోవడం విచారకరం

**- టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి**

**సూర్య -కోరుట్ల**



నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, అవకతవకల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం విచారకరమనీ, తక్షణమే సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. కోరుట్లలో శుక్రవారం విలేకరులతో ఆయన మాటాడుతూ జాతీయ స్థాయి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మెడికల్ అడ్మిషన్ల కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది విద్యార్థులు నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారనీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నీట్ అవకతవకల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లు ఇప్పటివరకూ నోరు విప్పకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ఎద్దేవా చేశారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని కోచింగులు తీసుకోని పరీక్షలు రాస్తే చివరి నిమిషంలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరగడం కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ అంశాలు విద్యార్థులను తీవ్రంగా కలవరపెడుతున్నాయన్నారు. నీట్ పరీక్ష వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే స్పందించి సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నర్సారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

**సూర్య మెట్పల్లి:-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి ని నియమించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్పల్లి పట్టణ జాయింట్ సెక్రెటరీ మారుతి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభమైన ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు .రాష్ట్రంలో లిక్కర్ కి మంత్రి ఉన్నాడు కానీ విద్యాశాఖ కి మంత్రి లేదు అని మండిపడ్డారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు . ఈ కార్యక్ర మంలో జాయింట్ సెక్రెటరీ అభి, వెంకట్,ప్రణీత్,వినయ్ పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శనివారం 22 జూన్ 2024 5


# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**-అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య గోదావరిఖని**

ఇక్కడి రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాల తహసీల్దార్ కార్యాలయాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి విధుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలం పరిధిలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల వివరాల పై కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలం పరిధిలో నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించుకొని వాటి ప్రకారం పెండింగ్ ధరణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కువ సమస్యలు ఉన్న గ్రామాల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు. మండలాల పరిధిలో ఎక్కడా అక్రమంగా ఇసుక, మట్టి తరలింపు జరగకుండా తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పాలకుర్తి మండలం బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంతర్గాం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సైతం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న లేబర్ రూమ్, ఔట్ పేషెంట్ విభాగం, మందుల పంపిణీ విభాగం, ఆసుపత్రి ప్రాంగణం, జనరల్ వార్డును తనిఖీ చేశారు. ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ వివరాలను, రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించా రు. ఆ తదుపరి అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలో స్టాఫ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు, వారికి అందుతున్న సేవలు, గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షల నిర్వహణ, 102 వాహన వినియో గం, పౌష్టికాహారం సరఫరా, తదితర అంశాలపై ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారా, డయాగ్నస్టిక్ హబ్ నుంచి రెగ్యులర్ గా వాహనం వస్తుందా వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బసంత్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సైతం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మెరుగైన ఫలితా లను సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ 4వ, 5వ తరగతి విద్యార్థులను లెక్కలకు సంబంధించి కొన్ని ప్రశ్నలు వేయగా, పిల్లలు సరైన సమాధానాలు చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య, విద్యార్థుల సంఖ్య వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదోన్నతుల కారణంగా పాఠశాలలో ఖాళీ అయిన రెండు ఎస్.జి.టీ టీచర్ల బదిలీలో భర్తీ అవుతారని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. ప్రతి ఉపాధ్యాయునికి టైం టేబుల్ అందించి పిల్లలకు తరగతులు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో





125 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలుసుకున్న కలెక్టర్, విద్యార్థుల సంఖ్య 150 పెరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాలకుర్తి మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచిందని, దీనికి సంబంధించి రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోని పదవ తరగతి విద్యార్థులపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడంతో పాటు 9 జీపీఏ కంటే ఎక్కువ గ్రేడ్ వచ్చే విధంగా కృషి చేయాలని, కనీసం ముగ్గురు విద్యార్థులకు ఐఐఐటి సీటు లభించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో జరుగు తున్న హెల్త్ చెకప్ ను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యా ర్థుల ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అధికంగా విద్యార్థులకు డెంటల్ సమస్య లు ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్ వారికి అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబం ధిత అధికారులకు సూచించారు. పాఠశాలలో ఉన్న వంటగదిని కలెక్టర్ పరి శీలించి పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలి ని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో ఉన్న బోర్ సమస్య పరిష్కారానికి ప్రధాన ఉపా ధ్యాయులు పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ తో కలిసి ప్రతి పాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**సూర్య సుల్తానాబాద్**



ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దుపదాల శ్రీరాములు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవ అధికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి పట్టణానికి చెందిన యోగా మాస్టర్ యెల్లె మల్లేశం వివిధ యోగ ఆసనాలు నేర్పించి వ్యాయామం చేయించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శరీరం లోని అన్ని అవయవాలకు వ్యాయామం జరుగుతుందని, ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. యోగా చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా మాస్టర్ ఎల్లె మల్లేశంను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ , ఎజీపీ మేకల తిరుపతి రెడ్డి, న్యాయవాదులు ఆకారపు సరోత్తం శ్రీరాములు, అవునూరి సత్యనారాయణ, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, గజభీంకార్ గోపీనాథ్, కోర్టు సూపరింటెండెంట్ హరనాథ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గడువులోగా రా రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఖరీఫ్ 2022-23 గాను సీఎంఆర్ రా రైస్ డెలివరీని నిర్దేశిత గడువు లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో ఖరీఫ్ 2022-23 సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు. సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సి.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని' టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ

**-బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించండి**

**-రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య గోదావరిఖని**

ఇక్కడి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు రిసెప్షన్ సెంటర్ సందర్శించి పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు అందుతున్న సేవల పై ఆరా తీశారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలు తెలుసుకున్న సీపీ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, భౌగోళిక పరిస్థితులు, బొగ్గు గనులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏ విధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారి సమస్యను తెలుసుకొని చట్టపరిధిలో ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ కు వెళితే తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం, భరోసా బాధితులకు వచ్చే విధంగా పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందించాలని సీపీ ఆదేశించారు. పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్రీ, ఫెయిర్, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ కష్టపడడం జరిగిందని, ఇప్పటి నుంచి సాధారణ విధులపై దృష్టి పెట్టి నేరాల నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ పై





దృష్టి సారించి, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని అక్కడ ఉన్న పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డే, నైట్ పెట్రోలింగ్, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ మొక్కలు నాటారు. సీపీ వెంట కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ లు రవీందర్, లింగమూర్తి ఉన్నారు.

# వైభవంగా రంగనాథ స్వామి రథోత్సవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయరామనరావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బొంపల్లి గ్రామంలోని శ్రీ భూ గోదా సమేత రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి రథోత్సవ మహోత్సవ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరామనరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన అంతర్గత సి.సి రోడ్డును శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రామ్మూర్తి, మాజీ జడ్పీటీసీ సారయ్య గౌడ్, ఎంపీటీసీ ఏదెల్లి శంకరయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు మండల సత్యనారాయణ రెడ్డి, గుర్రాల వీరేశం, గుర్రాల రాజు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు బొంపల్లి గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యోగాను విశ్వవ్యాప్తంగా అమలు చేయుటకు భారతదేశం కృషి

**- తెలంగాణ రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్**

## సర్దార్ రవీందర్ సింగ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచానికి భవద్గీతను అందించిన భారతదేశం నేడు యోగాను విశ్వవ్యాప్తంగా అమలు చేయుట కు భారతదేశం కృషి ఎనలేనిదని తెలంగాణ రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. స్థానిక ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా యువజన క్రీడా శాఖ మరియు జిల్లా యోగా అసోసియేషన్స్ సంయుక్తంగా నిర్వహించిన పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడినారు. యాంత్రిక జీవనశైలిలో పెరిగిన వేగాన్ని మానవుడు తట్టుకోలేక అనేక ఒత్తిళ్లకు లోనై పలు రుగ్మతల బారిన పడి



మానసికంగా మరియు శారీరకంగా కృంగిపోతున్న ఈ రోజులలో యోగాసాధన ఒక్కటే ఆ వేగాన్ని తట్టుకొని ప్రశాంత జీవితాన్ని గడపగలరని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అంతర్భాగంగా చేసుకొని సాధన చేయాలని ఆయన కోరినారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనా యోగను ముందు తరాల వారికి అందించాలనే లక్ష్యంతో యోగా క్రీడాకారుల సంక్షేమాన్ని గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చినారని జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి తెలిపారు. యోగా సాధన అనంతరం రాష్ట్ర యోగ జట్ల తరఫున ఫెడరేషన్ కప్ మరియు జాతీయస్థాయిలో పాల్గొన్న ప్రాంతీయ క్రీడా పాఠశాల, జిల్లా క్రీడాకారులు ఆమని, ఇందు ప్రియ, అభినయ్, దీపక్, చరణ్ తేజ, హర్షిత్ బాలాజీ, అశ్విత్, అక్షిత్, అంజని ప్రసాద్, రంజిత్ లను అతిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ లీలా ప్రసాద్ యోగా శిక్షకులు వావిలాల కిష్టయ్య, రామకృష్ణ, కోటేశ్వరరావు, క్రీడా శాఖ శిక్షకులు ఇందిర, పవన్ కుమార్, సాయిరాం , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలి

**- కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి**

**సూర్య చిగురు మామిడి..**



హుస్నాబాద్ పట్టణంలో ఈనెల 24న తిరుమల గార్డెన్ లో చేపట్టనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్నారని తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దాదాపు 60రకాల కంపెనీలతో మాట్లాడి 5వేల ఉద్యోగాల నియామకానికి సంబంధించి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. 24న సోమవారం 10గంటల వరకు తిరుమల గార్డెన్ లో నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి తగు సర్టిఫికెట్లతో హాజరు కావాలని చెప్పారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంతాల మహిపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. పెద్ద ఎత్తున హాజరై ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,మంత్రి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పట్ల హుస్నాబాద్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తున్నారని మహిపాల్ రెడ్డి తెలిపారు.

# సనాతన యోగా శాస్త్రానికి వన్నె తెచ్చిన
# అల్ఫోర్స్ హై స్కూల్ యోగా ఉత్సవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించడానికి ఎంతో కృషి చేస్తున్నారని, వివిధ రకాల ప్రక్రియలను అమలు చేస్తున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్లో యన్.సి.సి సమన్వయంతో వేడుకగా , అట్టహాసంగా ఏర్పాటు చేసినటువంటి "అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల" కు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఎటువంటి ఆరోగ్య సమస్య లేకుండా జీవితాన్ని గడపాలనుకుంటారని దానికి ఎటువంటి అవరోధాలు లేకుండా చూసుకోవాలని సూచిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆరోగ్య సమాజానికై చేయూతనిచ్చి ముందంజలో ఉండాలని తెలిపారు. నేడు ప్రపంచంలో చాలా మంది రోగాల బారిన పడుతున్నారని దీనికి ప్రధాన కారణం వ్యాయమం, యోగా చేయకపోవడమని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగాను సాధన చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. యోగా ద్వారా ప్రతి ఒక్కరు ఒత్తిడినుండి ఉపశమనం పొందడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ద్వారా ఉద్యోగాన్ని కొనసాగిస్తూ చక్కగా జీవితాన్ని కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యన్.సి.సి క్యాడెట్స్ పూజశ్రీ, సూర్యప్రకాష్, యోగా శిక్షకులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యోగ నిత్యజీవితంలో ఒక భాగం కావాలి

**-కపిల్ బాల కుటీర్ సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు శాంతా, తిరుపతి**

**25 సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యోగ నిత్యజీవితంలో ఒక భాగం కావాలని, యోగా సాధన తో మానవ శరీరానికి అనేక ప్రయోజనాలున్నాయని కపిల్ బాల కుటీర్ బాధ్యులు కరీంనగర్ ఐసిపిఓ శాంతా, తిరుపతి అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని కపిల్ కుటీర్ - సంక్షేమ చారిటబుల్ ట్రస్టు కరీనగర్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులచే సూక్ష్మ వ్యాయామం, ఆసనములు ప్రాణాయామం లాంటివి చేపట్టారు. అనంతరం యోగ చేయడం వలన కలిగే ప్రయోజనాలు, ఆరోగ్య విషయాలు, మానసిక దృఢత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించి మార్గ నిర్దేశం చేశారు.

# నేటి యాంత్రిక యుగంలో యోగా తప్పనిసరి

**- ఏసిపి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నిత్య కృత్య జీవనశైలిలో యోగా ఒక భాగంగా తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని కరీంనగర్ ఏసిపి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన యోగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నేటి యాంత్రిక యుగంలో మనిషి అనేక ఒత్తిడిలకు గురవుతున్నాడని, మనిషి శారీరక రుగ్మతలకు లోనవుతున్నాడని వీటన్నింటిని యోగా చేయడం ద్వారా నివారించుకోవచ్చని అన్నారు. యోగ అనేది మనిషి జీవనశైలిలో ఒక భాగంగా ఉండాలన్నారు. యోగ పతంజలి సభ్యులు, విశ్వ ఆయుర్వేద పరిషత్ సభ్యులు, విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థల వారు వివిధ యోగాసనాలు వేశారు .ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వరరావు ఎస్సీ కార్పొరేషన్ అధికారి నాగార్జున జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ వెంకట్, రాంబాబు కరీంనగర్ జిల్లా యోగ కన్వీనర్ డాక్టర్ యస్రబ్ సుల్తానా, కో కన్వీనర్ డాక్టర్ సంజీవ్ కుమార్, నేచురోపతి వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆయుష్ వైద్యాధికారులు డాక్టర్ ప్రేమ్ సాగర్, డాక్టర్ అరుణ ,డాక్టర్ ఫరహానా కాతూన్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి, జిల్లా అధికారులు ,పతంజలి యోగ సమితి కోఆర్డినేటర్ ముత్యాల రమేష్, ఆయుష్ ఫార్మసిస్టులు అన్వర్, రాజేశ్వర్ ,అనిల్, సిబ్బంది సంజీవరావు, అరుణ ,రజాక్ ,పుష్ప పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో బండి సంజయ్ పూజలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం పూజలు జరిపారు గత ఎన్నికల ముందు ఆలయంలో పూజలు చేసిన ఆయన గెలిచిన అనంతరం తిరిగి మొక్కు చెల్లించడానికి అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకున్నారు అర్చకులు గొడవర్తి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు అందించారు ఆత్మీయ సన్మానం జరిపారు ఆలయ ఆవరణలో ఉన్న గోశాలను సందర్శించారు ఇందులో ఆలయ కమిటీ సభ్యులు సిరిమల జయేందర్ సామల ప్రతాపరెడ్డి రాజేంద్రప్రసాద్ దామోదర్ సహారా శ్రీనివాస్ శ్రీధర్ శివ తదితరులు పాల్గొన్నారు

**బండికి అపూర్వ స్వాగతం :** కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారి జమ్మికుంటకు వచ్చిన బండి సంజయ్ కు అయ్యప్ప ఆలయం వద్ద బిజెపి శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు గజమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి తో పాటు స్థానిక నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు ఆకుల రాజేందర్ జీడిమల్లేష్ సంపెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ

**సూర్య గన్నేరువరం**



మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశా నుసారం ఈరోజు గన్నేరువరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు ఎంపీపీ లింగాల మల్లారెడ్డి పంపిణీ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ భిక్షపతి, MPDO తీగల శంకర్, MEO శ్రీనివాస్ రెడ్డి, HM, SMC చైర్మన్ మల్లేశం గౌడ్, నాయకులు ముస్కు కర్ణాకర్ రెడ్డి, బొడ్డు సునీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ఇటీవల సింగరవేణి తిరుపతి మరణించారు. వారి కుటుంబాన్ని శుక్రవారం మండల ఫిషర్ మెన్ అధ్యక్షులు ఎలవేణి సదయ్య ఆధ్వర్యంలో జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి మల్లేష్ లు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతల శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి తిరుమలేష్, సింగరవేణి నరేష్, ఎలివేణ శ్యామ్, ఈదునూరి అనిల్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య వీణవంక**



10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కేజీబీవీ వీణవంక, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పోతిరెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు యోగా ప్రాముఖ్యత, యోగా సంబంధ విషయాలను వివరించారు. యోగా అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరికీ యోగాసనాలు చాలా అవసరమని అన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ జీవితంలో నిబద్ధతో కూడిన అలవాటుగా చేసుకోవాలన్నారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇతరులకు వివరించాలన్నారు. అలాగే విద్యార్థులు కూడా కేవలం చదువు మాత్రమే కాకుండా యోగాను దినచర్యలో భాగంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షబానా, సంపత్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లావణ్య, పిఈటి మౌనిక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా యోగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వాకర్స్ తో యోగా చేయించి, యోగా వల్ల ఉన్న ప్రయోజనాలను వివరించారు. మనిషి ఆరోగ్యంగా ఉండడానికి యోగ ఎంత ఉపయోగపడుతుందో వివరించారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు కొన్ని రాజిరెడ్డి, సొల్లు సారయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు ముక్క రమేష్, వెంకట్ రెడ్డి, ముత్యంరాజు, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మొబిన్, ప్రభాకర్, వేల్పుల రత్నం, పాక సతీష్, వెంకట్రాజ్యం, శ్రీనివాస్, మునీరుద్దీన్, విద్యానంద్, ప్రకాష్, రాజిరెడ్డి, సలీం, రాజలింగం, రాజు, దశరథం, ప్రభాకర్ రెడ్డి, రవీందర్, ప్రతాప రమేష్, మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నాకబందీ

**– అసాంఘిక శక్తులను,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకే జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు**

**– జిల్లా ఎస్పీ : అఖిల్ మహాజన్**

**సూర్య, వేములవాడ**

శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా అసాంఘిక శక్తులను,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసి ప్రజల్లో భద్రత భావం కల్పించడ కోసం నాకబంధీ లాంటి కార్యక్రమాలు తరచు నిర్వహించడం జరుగుతుందని,అందులో భాగంగా శుక్రవారం రోజున సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లాలోకి వచ్చే అన్ని దారులులలో, మండల కేంద్రాల్లో పోలీస్ అధికారులు,సిబ్బంది టీంలుగా ఏర్పడి ఏకకాలంలో ముమ్మర తనిఖీలు చేసి అనుమానాస్పదంగా కనపడిన వ్యక్తుల వివరాలు,వాహనాలు వాటి డాక్యుమెంట్స్ తనిఖీ చేసి,డాక్యుమెంట్స్ లేని,నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహ



నాలను సీజ్ చేయడంతో పాటు మైనర్ డ్రైవింగ్ చేసే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.నాకబందిలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వేములవాడ,తిప్పాపూర్ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక శక్తులను ,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు,నేరాని వారణకే జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే జిల్లా పోలీసులు లక్ష్యమని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించినచో చర్యలు చేపడతామన్నారు. తరచూ ఇలాంటి తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గించి ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసినా, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపినా,హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపినా , మైనర్ డ్రైవింగ్ చేసినా ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.దొంగ వాహనాలను గుర్తించడానికి,ప్రమాదాల నివారణకు,నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని అరికట్టడానికి ఈ తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు పోలీస్ వారికి సహకరించలని కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ స్వరాష్ట్రం కోసం కలలుగన్న మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షుడు జూకంటి జగన్నాథం అన్నారు.శుక్రవా రం సిరిసిల్లలోని గాంధీ చౌక్ వద్ద మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెషర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు కవులు,రచయితలు, పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జూకంటి జగన్నాథం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్త,తెలంగాణ స్వరాష్ట్రానికి మూలకారణమైన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణను సాధించిన తర్వాత తను చూడలేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. తన ఆశయాలకను గుణంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మా.ర.సం.అధ్యక్షులు టివి నారాయణ,ప్రధాన కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్, ఎలగొండరవి,అంకారపు రవి,బూరదేవానందం, దూడం గణేష్,వంశీ,వెంగళ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం..

**– కళాశాల ప్రిన్సిపాల్ వి.విజయలక్ష్మి**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతిరోజు యోగాసనాలు చేసినట్లయితే మానసికంగ శారీరకంగ ఆధ్యాత్మికంగాను ఉత్తేజితంగా ఆరోగ్యవంతమైన సమాజం రూపొంది దేశ ప్రగతికి తోడ్పడును అందిస్తుందని పేర్కొన్నారు. కళాశాలకు చెందిన భౌతిక శాస్త్ర అధ్యాపకులు శ్రీ ఆదిష్ణ విద్యార్థులకు పలు రకాల యోగాసనాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి పాక ధర్మపురి వైస్ ప్రిన్సిపల్ పీట్ల దాసు ఆంజనేయులు శ్రవణ్ బిక్షమయ్య వాణి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగదినోత్సవ వేడుకలు

**సూర్య.ఇల్లంతకుంట**



మండలకేంద్రంలోని వాణీనికేతన్ హై స్కూల్లో,పెద్ద లింగాపూర్, పలు గ్రామాల్లో ప్రపంచ యోగదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఆందోళనలు దూరం అవుతాయని ఉపాధ్యాయులు సూచించారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి. ప్రిన్సిపాల్ శ్రీనిధితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంలో ఉపాధి కూలీలు

**సూర్య ఇల్లంతకుంట**



అంతార్జీతీయ యోగ దినోత్సవం సందర్భంగా మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామ ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలతో అమృత్ సరోవర్ చెరువు వద్ద యో గా కార్యక్రమాన్ని నిర్వహించా రు.తోలుత గ్రా మంలో యోగ పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస మూర్తి,ఏపీవో చంద్రయ్య,పంచాయతీ సెక్రెటరీ విజయ లక్ష్మీ,ఫీల్డ్ అసిస్టెంట్ లు,ఉపాధి కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో వాహనాల తనిఖీలు

**సూర్య. ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో ఎస్సై ఎల్. రాజు నేత్రత్వంలో పోలీసులు వాహనాలను ఆకస్మికంగా శుక్రవారం తనిఖీలు చేశారు. నాలుగు, ద్విచక్ర వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు ను పరిశీలించారు. తనిఖీలు చేస్తున్న తరుణంలో వాహనం ద్వారా సరఫరా చేస్తున్న యువకున్ని అదుపులో తీసుకున్నట్లు,విచారణ చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై వాహన దారులతో మాట్లాడుతూ మైనర్ పిల్లలకు వాహనాలను డ్రైవ్ చేయనివ్వొద్దని, చేసినట్లుయితే అది కూడా చట్టరీత్యా నేరమే అవుతుందని వివరించారు.ఏఎస్సై,హెడ్కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ వున్నారు.

## ఆధైర్య పడొద్దు..అండగా ఉంటాం...

**– అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు మాజి మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శ..**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన మల్లవరం మధుసూదన్ రెడ్డి కొడు కు మనీదీప్ రెడ్డి ఇటీవల అనారో గ్యంతో మృతి చెందగా వారి కుటుం బ సభ్యులను కేటీఆర్ పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన మల్లవరం సదాశివరెడ్డి వారం రోజుల క్రితం అనా రోగ్యంతో మృతిచెందగా వారి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ ప్యాక్స్ ఉపాధ్యక్షుడు ఎర్ర రామాంజనేయ గౌడ్ నేతలు కమ్మరి రాజరాం, కోమిరిశెట్టి లక్ష్మణ్ మాజి సర్పంచ్ రాజిరెడ్డి లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ప్రగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రహదారులు, భవనాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, పెండింగ్ లో ఉన్న పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో ప్రగతిలో ఉన్న పలు వంతెనలు, రహదారుల నిర్మాణాల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. వర్షాకాలం నేపథ్యంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా క్షేత్ర స్థాయిలో ఎక్కడైనా మరమ్మతులు అవసరం ఉంటే చేపట్టాలని అన్నారు. ఇంకా ఎక్కడైనా వంతెనలు, రహదారులు నిర్మించాల్సి ఉంటే, వాటి మంజూరు కోసం సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు.సమీక్షలో ఆర్ & బి ఈఈ శ్యామ్ సుందర్, డీఈ శాంతయ్య, ఏఈ లు కిరణ్, సతీశ్, నరేందర్ లు పాల్గొన్నారు.

## జీరో బిల్లుల కోసం బారులు తీరిన జనాలు...!

**-జీరో బిల్లుల కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు...!**

**- 200 యూనిట్ల లోపు ఉన్న జీరో బిల్లు రావడం లేదని ఆందోళన...**

**- జీరో బిల్లు అందరికా.. కొందరికా....?**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయం లో జీరో కరెంట్ బిల్లుల కోసం దరఖాస్తు దారులు బారులు తీరుతున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు సమర్పించిన జీరోబిల్లు రావడం లేదని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.200 యూనిట్ల లోపు తిరిగిన బిల్లులు రావడం ఏంటని, జీరో బిల్లులు అందరికా.. కొందరికా? అని మండిపడుతున్నారు. ప్రజా పాలన దరఖాస్తుల సమయంలో గ్రామ సభలు నిర్వహించి పూర్తి సమాచారం తీసుకొని, అధికారులు ఆన్లైన్లో నమోదు చేయకపోవడం వలన జీరో బిల్లులకు అర్హులు కాలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజా పాలన దరఖాస్తు భార్య పేరున ఉండి, కరెంటు మీటరు భర్త పేరున ఉన్నందున ఫోన్ నెంబర్ మ్యాచ్ అవ్వకపోయినా, ఇల్లు తండ్రి పేరు నా ఉండి కొడుకుకు కూడా ఉచిత జీరో కరెంటు బిల్లు రావడంలేదని మరల దరఖాస్తు చేయాలంటున్నారని ఆందోళన చెందుతున్నారు. గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉండి ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకున్న అధికారులు స్వీకరిస్తున్నారు గాని నమోదు చేయడం లేదు.అధికారులు ప్రభుత్వం నుండి నమోదు చేయడానికి లాగిన్ ఆప్షన్ లేదని అధికారులు చెప్పడంఏంటని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వం ఉన్నతాధికారులు చొరవ చూపించి అర్హులైన వారందరికీ జీరో బిల్లులు వచ్చేలా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యంకు ప్రభుత్వ విప్ ఆది ప్రగాఢ సంతాపం

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీవియోగం చెందిన నేపథ్యంలో ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి అకాల మరణం తీవ్ర బాధాకరమని,సత్యం కి ఈ సమయంలో ఆ దేవుడు మనోధైర్యం కల్పించాలని, రూపాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# రైతన్నల ప్రకృతి పండుగ "ఏరువాక పున్నమి"

## - కోటి ఆశలతో వరుణుడి కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు. - నేడే ఆరుద్ర కార్తి ఆరంభం

**సూర్య, రాయికల్**

రైతన్నల ప్రకృతి పండుగ...అన్నదాతలకు అండగా ఉండే బసవన్నల ఆత్మ పండుగ.. ఏరువాక పున్నమి పండుగ నేడు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, పౌర్ణమి తిథులలో జ్యేష్ఠ పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ పర్వదినాన సాగరంలో స్నానం, ప్రవహించే నదుల్లో స్నానాలు చేస్తారు. నిండు చంద్రుడు పౌర్ణమి తిథి వేళ ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ మాసానికి ఈ పేరు వచ్చిందని పండితులు చెబుతారు. ఈ నేపథ్యంలో 21 జూన్ 2024 శు క్రవారం నాడు జ్యేష్ఠ పౌర్ణమి లేదా ఏరువాక పున్నమి వచ్చింది. ఈ పవిత్రమైన రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజను చేస్తారు. ఇది అనాది కాలం నుంచి వస్తున్న ఆచారం. ఈ సమయంలో తమ పొలాల్లో ఎద్దులతో నాగలితో దుక్కి దున్నడాన్ని 'ఏరువాక' అంటారు. ఏరు అంటే ఎద్దులను కట్టి దున్నడానికి ఆరంభమని చెబుతారు. ఈ వేడుకను శాస్త్ర పరంగా ప్రారంభిస్తారు అంటే ఈ పర్వదినాన వ్యవసాయ పనులు ప్రారంభించడం అని అర్థం. ఈ సందర్భంగా ఏరువాక పున్నమి రోజునే వ్యవసాయ పనులను ఎందుకు ప్రారంభిస్తారు. ఏరువాక పున్నమి రోజు పశువులను పూజించి.. రైతులు పొలం పనులు ప్రారంభించాలని పురాణాల్లో పేర్కొన్నారు. రైతులు ఎడ్లకు నాగలి,ఇతర వ్యవసాయ పనిముట్లకు పూజలు చేస్తారు.రైతులు తమ



పొలంలో భూమి పూజ చేసి,వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు.మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం.దేశ ప్రగతి మొత్తం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుంది. అందుకే మన దేశంలో ఎప్పటికీ రైతే రాజు. అలాంటి అన్నదాతలకు ప్రత్యేకమైన పండుగ ఒకటుంది.అదే ఏరువాక పౌర్ణమి.ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి రోజును మనం ఏరువాక పౌర్ణమిగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోంది.

**ఏరువాక పౌర్ణమి ఆరంభ ప్రాశస్త్యం..**

రోళ్లు పగిలే రోహిణి కార్తె వెళ్లి, తొలకరి చినుకులను తెచ్చే మృగశిర కార్తె రాకను స్వాగతిస్తూ జరుపుకునేదే ఏరువాక పౌర్ణమి.వర్ష ఋతువు ప్రారంభంలో వచ్చే ఏరువాక పౌర్ణమి రోజు రైతులు ఎద్దులను, నాగలిని పూజించి దుక్కి దున్నడం ప్రారంభించేవారని ఈ పండుగ గురించి ఋగ్వేదంలో వివరించారు.కర్షకుల పండుగ ఏరువాక పౌర్ణమి సహజంగా కర్షకుల పండుగ. భూదేవిని నమ్ముకొని పంటలు పండించే రైతులు వర్ష ఋతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం ప్రార్థిస్తూ వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలు బాగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఏరువాక పౌర్ణమి రోజును వేడుకగా జరుపుకుంటారు.ఈ రోజున మట్టిని నమ్మి కష్టించి పని చేసే రైతులు భూమి పట్ల, సమస్త ప్రకృతి పట్ల తన భక్తి ప్రపత్తులు చాటుకుంటూ ఉదయాన్నే ఎడ్లను కడిగి వాటి కొమ్ములకు రంగులు పూసి, రకరకాల గజ్జెలు, గంటలు, పూసల దండలతో, పూల దండలతో ఎద్దులను సర్వాంగసుందరంగా అలంకరించి, పొంగలి ప్రసాదాలతో, మంగళ వాయిద్యాలతో పొలాలకు ఊరేగింపుగా వెళ్లి అంగరంగ వైభవంగా పొలం దున్నడం ప్రారంభిస్తారు. గోగునార తోరణాలు.. కొన్ని ప్రాంతాల ప్రత్యేకం ఏరువాక పౌర్ణమి రోజు కొన్ని ప్రాంతాలలో ఆయా గ్రామంలో ఊరి ముంగిట గోగు నారతో చేసిన తోరణాలను కడతారు. ఈ తోరణాల మధ్యలో అక్కడక్కడా జిలేబీలు, గారెలు, కరెన్సీ కాగితాలు ఎత్తులో



కడతారు. దీనినే ఏరువాక తోరణం అని అంటారు. రైతులు తమ తమ పశువులను ఈ ఏరువాక తోరణం కిందుగా పరుగులు పెట్టిస్తారు. అప్పుడు వారు ఏరువాక తోరణం నుంచి తమకు దొరికిన వాటిని తీసుకెళ్తారు.దీనిని వారు అత్యంత పవిత్రంగా భావించి తమ పొలాల్లో, ధాన్యాగారంలో దాచి ఉంచుతారు. అలా చేయడం వల్ల పంటలు సమృద్ధిగా పండి కరువు ఉండదని రైతుల విశ్వాసం. యూరప్ వంటి విదేశాలలో కూడా మే పాన్ అనే పేరుతో ఈ ఏరువాక పూర్ణమిని జరుపుకుంటారు.

**అందరి పండుగ ఏరువాక పౌర్ణమి..**

ఏరువాక పౌర్ణమి పండుగ ఒక్క అన్నదాతకు మాత్రమే కాదు. మనందరికీ పండుగే! ఎందుకంటే రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. దేశమంటే మనమందరం కదా! అందుకే ఈ పండుగ మనందరికీ కూడా పండుగే.ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అందరూ ఏరువాక పౌర్ణమి పండుగను ఆనందంగా జరుపుకుంటారు.

**నేటి నుండి ఆరుద్ర కార్తి ఆరంభం..**

ఏరువాక పౌర్ణమి రోజు నుండి ఆరుద్ర కార్తె ఆరంభం కావడంతో అన్నదాతల్లో ఆనంద ఉత్సవాలు అలుగుకుంటాయి.ప్రకృతి ప్రసాదించే సూచికగా ఆరుద్రపురుగులు రైతన్నలకు ఆగుపించగానే రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆస్పత్రిలో ఉన్న జనరల్ ఓ.పి., దంత వైద్య విభాగం, కంటి వైద్య విభాగం, ఎముకలు, కీళ్ల నొప్పుల విభాగం, ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డ్ , సైక్రియాటిక్ విభాగాలను కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రి సమీపంలో గల మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఓటి బ్లాక్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, చిన్నపిల్లల ఓపి, ఆరోగ్య మిత్ర, మందులు ఇచ్చే గది, పోస్ట్ నెటల్ వార్డు, రిసెప్షన్ లను తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పనిచేసే వైద్యులకు, వైద్య సిబ్బందికి, ఇతర సిబ్బందికి బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. మాతా, శిశు ఆసుపత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు అవుతున్నాయో అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మరింత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, తల్లి, బిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న సదుపాయాలను ప్రజలకు తెలియజేస్తూ, మరిన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, సంబంధిత వైద్య, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారత్ ఇచ్చిన విలువైన కానుక యోగా

## - యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు ప్రశాంత జీవనం సొంతం

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రపంచ మానవాళి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక యోగా అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద శు క్రవారం ఉదయం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యంతోపాటు ప్రశాంత జీవన విధానం అలవాటు అవుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం పని ఒత్తిడిలో ఉండే అధికారులు, సిబ్బంది యోగా సాధనతో తమ ఆరోగ్యంపై




పట్టుసాధించవచ్చున్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉంటూ తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారన్న ఆయన, సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్ధవంతంగా సేవాలందించగలని పేర్కొన్నారు.భారతీయతత్వం ప్రతిపాదిస్తున్న సార్వత్రిక విలువల్లాగే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక ధృక్పథాన్ని బోధిస్తుందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలు యోగాలోని శక్తిని, ప్రాముఖ్యతను గుర్తించి యోగాను విస్తృతంగా వినియోగంలోకి తీసుకొచ్చాయని వెల్లడించారు.ఇతర ఎక్సర్సైజ్ ల్లాగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా,ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యతను అందించే ఏకైక మార్గం యోగ మాత్రమేనని ఆయన అన్నారు.యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక



ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయని ఎస్పి వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ జీవనశైలి వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని,ఒత్తిడి, ఆదుర్దా వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రాచారి,సి.ఐ లు సదన్ కుమార్, అనిల్ కుమార్,మధుకర్,ప్రవీణ్ కుమార్, శ్రీలత , ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్ , యోగ గురువు శ్రీనివాస్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యాభ్యాసం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శు క్రవారం రోజున అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ధరూర్ క్యాంపులో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం , పురాణిపేటలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హన్మాజీ పేటలోని ప్రాథమిక పాఠశాల, జాబితా పూర్ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, పేర్కపల్లిలోని ఎం.పి.పి.ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మంజూరైన పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ పనులలో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా లేదా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తున్నారా లేదా అని విద్యార్థుల అటెండెన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతున్నదని, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, DEO జగన్ మోహన్ రెడ్డి, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## - డి.ఎస్.పి. రఘు చందర్ - జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌లలో యోగా నిర్వహణ



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు స్థానిక విరూపాక్షి గార్డన్ లో అన్నీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బం గా డిఎస్పీ మాట్లాడుతూ యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. పోలీసు శాఖ అనేది చురుకుదనానికి, శారీరక పటుత్వానికి పెట్టింది పేరు అని అన్నారు. యోగ వల్ల అనారోగ్య సమస్యల నుండి దూరంగా ఉండవచ్చని , పోలీసులు ఆరోగ్యము, చురుకుదనంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా వత్తిడి ని జయించి ఆరోగ్యంగా ఉండవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, రంగా రెడ్డి డి సి ఆర్ బి, ఎస్ బి, సి సి ఎస్, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ, మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి, RI లు జనీమియ,రామకృష్ణ, వేణు మరియు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జగిత్యాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య జగిత్యాల**

అంతర్జాతీయ యోగా దినోత్సవం జగిత్యాలలో శుక్రవారం నిర్వహి ంచారు. సందర్భంగా జగిత్యాల పట్టణంలోని స్థానిక గీతా విద్యాల యంలో నిర్వహించిన యోగా డే సెలబ్రేషన్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి డా .బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ యోగా మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయిందన్నారు. యోగాసనాల ప్రాధాన్యతని బట్టి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని 2015 జూన్ 21న నిర్వహించారని తెలిపారు. ఆ వేడుకల్లో 84 దేశాల నుంచి వచ్చిన నేతలతో పాటు మొత్తం 35,985 మంది యోగా చేసి రెండు గిన్నిస్ రికార్డులని నెలకొల్పారని వివరించారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా డేని సెలబ్రేట్ చేసుకుంటున్నాం్ న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణ హరి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ఉపాధ్యక్షులు పవన్ సింగ్, గదాసు రాజేందర్, మ్యాదరి అశోక్, రాపర్తి రాజ్ కుమార్, మామిడాల రాజగోపాల్, గడ్డల లక్ష్మి, సింగం పద్మ, మామిడాల కవిత బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్, నల్లగొండ దేవాలయానికి ఎన్ని నిధులు తెచ్చావు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మా రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గతంలో ఎంపి గా గెలిచిన బండి సంజయ్ కొడిమ్యాల మండలానికి చెందిన నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి ఎన్ని నిధులు మంజూరు చేసినారు. మాకు అతి సమీపంలో ఉన్న కొండగట్టు దేవస్థానానికి ఎన్ని నిధులు మంజూరు చేసినారు మీరు గతంలో ఎంపి గా ఉన్నప్పుడు కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఏ ఒక్క దేవాలయాలకు ఒక్కరూపాయి కూడా నిధులు కేటాయించలేదు. ఇప్పుడు మళ్ళీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి హెూదాలో వచ్చిన బండి సంజయ్ కొండగట్టుకి, నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాలకి వచ్చి వెళ్లినారు. కనీసం ఇప్పుడైనా మీ హెూం శాఖ సహాయ మంత్రి హెూదలోనైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దేవాలయాలకు నిధులు మంజూరు హామీ ఇచ్చి వెళ్తారు కావచ్చు అని అనుకున్నాము కానీ మళ్ళీ మీరు దేవుళ్ళ మీద కులం మతం పేర్లమీద కాలం గడిపి వెళ్తారనుకోలేదు. మీకు మీ నాయకులకు ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రముఖ దేవస్థానంలో తక్షణమే నిధులు మంజూరు చెయ్యాలని భారత రాష్ట్ర సమితి కొడిమ్యాల మండల యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి కోరారు.

## ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్.**



పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్,లిటిల్ జీనియస్ పాఠశాలలో ఇంటర్నేషనల్ యోగ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ఆయా పాఠశాలలో కరస్పాండెంట్లు మాట్లాడుతూ యోగాను చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కారెస్పాండెంట్లు బండి మహదేవ్, కోశాధికారి నీలి శ్రీనివాస్ , ఉపాధ్యాయులు రాధాకృష్ణ,విద్యసాగర్, చెట్పెల్లి శంకర్ పాల్గొన్నారు.

## ప్రగతిలో యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులచే యోగాసనాలు,ప్రాణయామం,సూర్య నమస్కారాలు,మెడిటేషన్ చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మానసికమైన ఉల్లాసం కలుగుతుందని,ప్రతిరోజు యోగా చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తమ వద్దనే పుస్తకాలు కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్న పాఠశాలల యాజమాన్యం

**సూర్య- కోరుట్ల**

పట్టణంలోనీప్రవేట్ పాఠశాలలో పుస్తకాలు మా దగ్గరనే కొనుగోలు చేయాలనితల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యన్ని అరికట్టాలి అనికొరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్య అనేది అతి పెద్ద వ్యాపారమైందని పాఠశాలలో దొరకని పుస్తకాలను బుక్ సెల్లర్ లతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కుమ్మక్కై కమిషన్ పరంగా దండుకుంటూ పుస్తకాలు కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు .ఇటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ,కోరుట్ల పట్టణంలోని కొన్ని పాఠశాలకు సరైన అనుమతులు లేకుండా కూడా పాఠశాలలు నడిపిస్తున్నారని అన్నారు. అన్ని అనుమతులు ఉన్న ప్రైవేట్ పాఠశాలలు మాత్రమే నడపాలని ప్రభుత్వాన్ని కోరుతూ జగిత్యాల డి ఈ ఓ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను సందర్శించాలని కోరారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ విరాళం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని తుంగూర్ ప్రాధమిక పాఠశాలలోని విద్యార్థులకు శ్రీకృష్ణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 6 నోటుబుక్స్ చొప్పున విరాళంగా అందజేశారు. విద్యార్థులకు నోటుబుక్స్ విరాళంగా ఇచ్చినందుకు ప్రధానోపాధ్యాయులు హేమలత శ్రీ కృష్ణ ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, తేజస్విని, శ్రావణి, స్వరూప, శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యులు ఓగుల అజయ్, సిరిపురం రాకేష్, ముజాయిద్, సిరిపురం నవీన్, పొన్నం చరణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యోగ చేద్దాం.. ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది వేసుకుందాం

**సూర్య -కోరుట్ల**



ప్రతిరోజు యోగా చేద్దాం ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది వేద్దామని యోగా నిర్వాహకుడు బౌద్ధి ప్రముఖు రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ వాకర్స్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో యోగ నిర్వాకుడు బౌద్ధి ప్రముఖు రవికుమార్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం యోగా రాచ మార్గముఅని ప్రతిరోజు యోగా చేద్దాం ఆరోగ్యంగా ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది వేసుకుందాం మార్పును మనతోనే ప్రారంభిద్దాం , వ్యక్తిగా మారుదాం వ్యవస్థ మారుతుందిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గణేష్ దొంతుల సుందరవరదరాజన్,కంటల భాస్కర్ ,రాచకొండ శ్రీనివాస్ ,గుడ్ల శ్రీకాంత్ ,ఇత్యాల శంకర్ ,జక్కుల ప్రవీణ్ ,ద్యావనపెల్లి నటరాజ్ ,రేగుంట ప్రసాద్ ,రుద్రంగి శ్రీనివాస్ .ఇందూరి ఆనంద్ ,బండ్ల శేఖర్ ,రాచకొండ నరేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సతీమణి ఆత్మహత్య విచారకరం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి అనారోగ్య కారణాలతో ఆత్మ హత్య చేసుకొని మరణించడం విచారకరమని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే సతీమణి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రూపాదేవి మరణం వారి కుటుంబానికి తీరని లోటని, వారి కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదిం చాలని అన్నారు.



## సమిష్టిగా కృషి చేశారు పాఠశాలను తెరిపించుకున్నారు

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల కొత్తపేటలో గత సంవత్సరం కేవలం ఆరుగురు విద్యార్థులు ఉండగా, ఈ సంవత్సరం విద్యార్థులు ఎవరూ లేకపోవడం తో బడి మూత పడే స్థాయికి చేరుకుంది. దీంతో ఉపాధ్యాయులు గ్రామస్తులను, గ్రామ యువతను కలిసి బడి మూత పడితే ఎదురయ్యే సమస్యలను వివరించి పాఠశాలలో విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని కోరారు. వెంటనే స్పదించిన గ్రామ యువత గ్రామస్తులను తల్లితండ్రులను ఒప్పించి పాఠశాలకు 26మంది విద్యార్థులను నమోదు చేయించడం పట్ల ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన గ్రామస్థులకు, గ్రామ యువ తకు, తల్లి తండ్రులకు ధన్య వాదాలు తెలుపుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబె డుతామని చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువత, గ్రామ స్థులు,తల్లి తండ్రులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిస్టిక్ ఆర్మ్స్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా ఎస్పీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని విధులు నిర్వహించే వివిధ పోలీస్ విభాగాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఇందులో భాగంగా జిల్లా కార్యాలయములోని DCRB, ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంతో పాటు ఆర్మ్స్ ను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది మరియు వారు నిర్వర్తిస్తున్న విధులను జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ ఏదైనా సమస్యతో వుంటే ఎప్పుడైనా తనను కలవచ్చు అన్నారు. ఎస్పీ వెంట ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ఆర్.ఐ జనిమియా సిబ్బంది ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌ను ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో కలెక్టర్ ను కలిసిన ఎస్పీ అశోక్ కుమార్ పూల మొక్కను అందించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.

# నేరాల పై అవగాహన అవసరం

## - -సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి



**సూర్య-గోదావరిఖని:**
సైబర్ నేరాలతో పాటు ఇతరాత్ర నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత ముఖ్యంగా మహిళలు పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఇందిరానగర్ ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ ప్రమాదాలు, మహిళలపై జరుగుతున్న నేరాల విషయం పై అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న టెక్నాలజీ ద్వారా సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతూ, అమాయకులైన ప్రజలకు మాయ మాటలు చెప్పి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు దోచుకుంటున్నారని వివరించారు. అపరిచిత వ్యక్తులకు సెల్ ఫోన్ కు వచ్చే ఓటిపి నెంబర్ చెప్పకూడదని, డబ్బులు అధికంగా వస్తాయంటూ మనలను ఆకర్షించే లింక్ లను క్లిక్ చేయడం ద్వారా బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బు మాయమైపోతుందని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల మాయలో పడి మోసపోయిన వారు వెంటనే 1930కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వడం నేరం అనే విషయాన్ని గమనించాలని, సరదా కోసం విపరీతమైన వేగంతో వాహనాన్ని నడపడం ద్వారా ఇటీవల పిల్లలు అనేకమంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోవడం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముఖ్యంగా ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సీఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్.సుగుణాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 24 వ తేదీన నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఈ నెల 24వ తేదీన ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ లోని వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడో దప ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలోని కార్మికుల యొక్క చట్టాలను మార్పుకు చర్యలు చేపట్టడం జరగబోతుందని, ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు దీనికి వ్యతిరేకంగా ఈ నెల 24వ తేదీన పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు ఎస్.రజిత, ఈ.లక్ష్మి, రేణుక, వసంత, గాజుల విజయ, ఓదెమ్మ, రాజ్యలక్ష్మి, సరోజన, విజయ, రాధ, భాగ్య, శ్యామల, తిరుమల, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు

### - ఈనెల 23 నుండి 27 వరకు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఈనెల 23 నుండి 27 వరకు 5 రోజులపాటు లోక కళ్యాణార్థం అధ్యాయనోత్సవాలు నిర్వహించబడునని రాజన్న ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న ఉదయం 11: 55 ని,, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించబడునని, ప్రతిరోజూ ఉదయం 6:30 ని,, నుండి స్వామివారికి పంచోపనిషత్ ద్వారా అభి షేకం,అర్చన, సాయంత్రం 4: 05 ని నుండి తొల్లెర్కము, ద్రావిడ వేద పారా యణము, నీరాజనం, మంత్రపుష్పము అనంతరం ప్రసాద వితరణ జరుగునని తెలిపారు.

## మంత్రిని విమర్శిస్తే సహించం

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని విమర్శిస్తే సహించేది లేదని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య అన్నారు. సెంటినరీ కాలనీ లోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి శ్రీధర్ బాబు ని విమర్శించే స్థాయి జెడ్పి చైర్మన్ పుట్ట మధు కి లేదని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జెడ్పి చైర్మన్ పుట్ట మధు తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మంథని నియోజకవర్గ అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, పివి గౌడ్, రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెల కొమురయ్య, రామగిరి మండల ఆర్గనైజ్ సెక్రటరీ మర్కొండ సంతోష్, తాటి సతీష్, సిద్ధం మురళి పాల్గొన్నారు.

## నిత్యం యోగా చేయండి - ఆరోగ్యంగా ఉండండి

### -జీఎంలు నరేంద్ర, కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిత్యం యోగా చేసి ఆరోగ్యంగా ఉండా లని ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సింగరేణి సంస్థ రామగుండం -3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులతో యోగాభ్యాస కార్యక్రమాన్ని యోగా శిక్షకురాలు సూదుల మల్లీశ్వరి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులందరూ వివిధ యోగాసనాలు అభ్యసి ంచారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడిని నివారిస్తుందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ యోగా విశిష్టతను గుర్తించి యోగ పట్ల అవగాహన కల్పిస్తున్నాయన్నారు. ఉద్యోగులందరూ రోజులో కొంత సమ యం యోగా, వ్యాయామానికి కేటాయించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. యోగాతో క్రమశిక్షణ కూడా మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సిహెచ్. వెంకట రమణ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు

**సూర్య రుద్రంగి**




అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించి ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ మన దేశానికి సంబంధించిన యోగా అనేది ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి దానికంటూ ప్రత్యేకమైన రోజుగా గుర్తింపు తెచ్చుకుందని, ఇది మన దేశానికి గర్వకారణం అన్నారు. ప్రతి మనిషికి అత్యంత ముఖ్యమైనది ఆరోగ్యమేనని అందుకే పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారని గుర్తుచేసారు. ప్రస్తుత కాలుష్య వాతావరణంలో ప్రతిరోజు యోగా చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రవికుమార్ కు గురు బ్రహ్మ అవార్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**



గోదావరిఖని లోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకుడు డాక్టర్ రవికుమార్ నాగండ్ల కి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "గురు బ్రహ్మ" అవార్డుతో నేషనల్ యూత్ ప్రాజెక్టు తెలంగాణ యూనిట్ ఘనంగా సన్మానించడం జరిగింది. కేవలం విద్య అంటే వ్యాపారం కాదు, ఒక సామాజిక బాధ్యత అని తలంచి రామగుండం పారిశ్రామిక ప్రాంతం మరియు చుట్టుపక్కల గల ఎంతోమంది పేద విద్యార్థులకు చేయూతనిచ్చి విద్యలో ప్రోత్సహించి వారిని మునుముందుకు పోయే విధంగా తీర్చిదిద్దుతున్నందుకుగాను ఈ అవార్డును ఇవ్వడం జరిగిందని ఎన్.వై.పి రాష్ట్ర అధ్యక్షుడు కె.యాదవ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున, ప్రిన్సిపాల్ వెంకన్న, అకడమిక్ ప్రిన్సిపల్ ఎస్.తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## రాములోరిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికారు. ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ కి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పేరు చెప్పుకొని, ఉద్యమకారుల పేరు చెప్పుకొని ఏ విధంగా వంచించి మోసం చేసిందో అందరికీ తెలుసు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మీద విరక్తి చెందిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అవకాశం ఇస్తే 6 గ్యారంటీ ల పేరుతో మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడ్డాక వంద రోజుల్లో నెరవేరుస్తామని చెప్పి ఎందుకు అమలు చేయలేకపోయారని ప్రశ్నించారు? కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం నడుస్తున్న క్యాబినెట్ సమావేశంలో వట్టి వట్టి అంశాల మీద చర్చించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క ఆలోచనలను ఇంకా మీరిచ్చిన 6 గ్యారంటీ ల మీద చర్చించి ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల మీద క్యాబినెట్లో చర్చించాల్సిందేనని, యుద్ధ ప్రాతిపదికన వాటిని అమలు చేయాల్సిందేనని, అర్హులైన పేదలందరికీ అందించాల్సిందేనని, లేనిపోని నిబంధనల పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తే ప్రజలు తిరగబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాతో మానసిక, ఆరోగ్య ప్రశాంతత

**సూర్య,రాయికల్**



ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యం బాగుంటుందని కస్తూర్బా విద్యాలయం ప్రత్యేక అధికారిని శోభారాణి అన్నారు. రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో గల కస్తూర్బా విద్యాలయంలో యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన యోగ ఆకృతి అందరినీ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు ఆరోగ్యం బాగుండాలంటే రోజు చేయవలసిన యోగ ఆసనాలను శిక్షకులు నేర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప్పుమడుగు మాజీ సింగిల్ విండో చైర్మన్ రవీందర్రావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు పోషకాహారం అందించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు 5 ఉన్నాయని గర్భవతులకు, చిన్న పిల్లలకు పోషకాహారం అందించాలని ఎంపిడివో శైలజ రాణి కోరారు. వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభ నిర్వహించి, గ్రామంలో ఉన్న సమస్యల గురించి చర్చించారు. గ్రామంలో బ్లాస్టింగ్ జరిగినప్పుడు గ్రామ ప్రజలు దుమ్ము ధూళితో ఆరోగ్య పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. పలుచోట్ల డ్రైనేజీలు సరిగలేనందున వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ , పంచాయతీ సెక్రటరీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య కోనరావుపేట**

రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని మందులు అందజేసే గది, పరీక్షలు చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్ ను పరిశీలించి, ప్రతిరోజు ఎందరు రోగులు వస్తున్నారని, సీజనల్ వ్యాధుల కేసులపై ఆరా తీశారు. అనంతరం దవాఖాన ఆవరణను పరిశీలించి, మెడికల్ ఆఫీసర్ కు పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈడీడీ రిజిష్టర్ ను పరిశీలించారు. ఈ నెలలో ఇప్పటివరకు 24 మంది డెలివరీ అయ్యారని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ కు తెలిపారు. అవసరమైన మందులు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తూ, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ డా.వేణు మాధవ్, తహసీల్దార్ విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# "యోగ"శారీరక మానసిక ప్రయోజనాలను కలిగి ఉంది

**– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర..**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



"యోగ "శారీరక , మానసిక ప్రయోజనాలను కలిగి ఉందని , యోగ అభ్యసనంలో శ్వాస, భంగిమలు, ధ్యానయోగం , మానసిక వ్యాయామాలు వంటి అనేక శారీరక పద్ధతులు ఉంటాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. యోగ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గంగారం శుక్రవారం గంగాధర మండలంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యోగ జీవితంలో సమతుల్యతను తెస్తుందని, ఆధ్యాత్మికంగా ఎదగవచ్చని, శరీరాన్నికొత్తగాపునర్జీవింపచేస్తుందన్నారు. ఒత్తిడి ,ఆందోళన, నిరాశ భయం లాంటి అనేక ఇతర ఆరోగ్య రుగ్మతలను తగ్గించడంలో యోగా సహాయపడుతుందన్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచంలోని దాదాపు 193 దేశాలు నేడు యోగా దినోత్సవం జరుపుకుంటున్నాయని, యోగా ప్రాముఖ్యతను తెలియజేసి ప్రపంచ దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకునేలా చేసిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్ , ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాజశేఖర్, మాజీ ఉప సర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్, అడే పు విష్ణు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య , ఇల్లందకుంట**



అంతర్జాతీయ యోగా దినోత్సవం సంద ర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని స్థానిక రైతు వేదికలో మండల ప్రజలు బిజెపి కార్యకర్తలు నాయకులు యోగాస నాలు చేశారు. అనంతరం మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మనిషి మానసిక శారీరక ప్రశాంతతకు ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుంది కాబట్టే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను పాటిస్తున్నాయన్నారు. మనస్సును శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మికతను అందించేదే యోగా అని చెబుతారన్నారు. యోగాను నిత్యం అభ్యసించడం వలన ఒత్తిడిని అధిగమించవచ్చని, భారతదేశంలో వేద కాలం నుంచే యోగ ఉందని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రతిపాదనను ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ముందు పెట్టారని దానికి ఐరాస మద్దతు లభించడంతో 2015 జూన్ 21 నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని ఆరోజున అన్ని దేశాలు యోగా డేగా పాటిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి , సీనియర్ నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి , కంకణాల రవీందర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి ఆరెల్లి శ్రీనివాస్ , సర్పంచ్ సాంబయ్య , భోగంపాడు సొసైటీ వైస్ చైర్మన్ షఫీ , విజయ్, చదువు సాయి రెడ్డి, సహకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, చల్లా జగ్గారెడ్డి ,తులాల శ్రీనివాస్, వినయ్, పుట్ట శ్రీధర్, సమ్మయ్య, పుత్తూరు రవీందర్, పవన్, అజయ్, రాంబాబు మరియు ఇతర నాయకులు మండల ప్రజలు పాల్గొన్నారు.

## నీ గానమే నా ప్రాణం
## 12 గంటల నిరంతర అఖండ భజన

**– అయ్యప్ప స్వామి మహా పడిపూజను విజయవంతం చేయండి**

**–అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి (ABADPS) జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్ దేశ్పండే**

**సూర్య కరీంనగర్ టౌన్**



అయ్యప్ప గురు స్వామి స్వీయ పర్యవేక్షణలో లోక కళ్యాణార్థం కరీంనగర్ లోని వైశ్య భవన్ లో ఈనెల 22 అనగా శనివారం రోజున ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు "నీ గానమే నా ప్రాణం" అఖండ భజన 12 గంటల పాటు నిరంతరాయంగా వివిధ భజన మండలుల గానామృతాన్ని, సాయంకాలం 7:30 నుండి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు మహోత్సవ చీఫ్ కో ఆర్డినేటర్స్ మెతుకు హేమలత పటేల్ మరియు నలుమాచు చంద్రశేఖర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం వైశ్య భవన్ నందు జరిగిన సన్నాహక సమావేశం నందు మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం సమస్త ప్రజలు సుభిక్షంగా ఉండాలనే సదుద్దేశంతో నిర్వహిస్తున్నటువంటి ఈ మహోత్సవానికి అయ్యప్ప స్వామి భక్తులు గురుస్వాములు, ధార్మిక బాంధవులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుకుంటూ %ౌ%ఉదయం 5 గంటలకు కాషాయ ధ్వజారోహణం ,5 గంటల 20 నిమిషాలకు స్వదేశీ గోపూజ ,5 గంటల 45 నిమిషాలకు అఖండ జ్యోతి ప్రజ్వలన ,6 గంటలకు "నీ గానమే నా ప్రాణం " 37 వ,వేదిక గా అఖండ భజన కార్యక్రమం నిరంతరంగా 12 గంటల పాటు కొనసాగుతుందని తదనంతరం అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలియజేస్తూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నలుమూలల ను0డే కాకుండా కేరళ ,తమిళనాడు నుండి కూడా గురుస్వాములు విచ్చేస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారం తో మహా అన్నప్రసాదం %ఆ% అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమ0 లో మెతుకు సమాజ సేవిక హేమలత పటేల్,ఆధ్యాత్మికవేత్త నలుమాచు చంద్రశేఖర్, వైశ్య సేవాకేంద్రం అధ్యక్షులు, సెక్రటరీ, కోశాధికారి చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, ముస్త్యాల రమేష్, వాసవీ ఆలయ ఛైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్, కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్, కాచం దీప్తి. మల్యాల అనంత నర్సయ్య డాక్టర్ అక్షిత, డాక్టర్ చిటుమల్ల ప్రదీప్, రామ్మోహన్ రావు, బల్మూరి కరుణాకర్ రావు. జిల్లా కృష్ణమూర్తి,. అన్నడి మోహన్ రెడ్డి, చిట్టుమల్ల కొండయ్య,గురు స్వాములు నరసింగరావు, గుండా రాధా కిషన్, బాసెట్టి రామన్న, శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీధర్, విశ్వనాథుల శ్రీనివాస్, కొండ రాంబాబు, తాటిపల్లి సతీష్ బాబు, కేశెట్టి లక్ష్మణ్ ,తొడురునూరి తిరుపతి, కైలాస నవీన్ ,శ్రీరాముల రాము, కట్కూరి చంద్రశేఖర్ ,గంగిశెట్టి సత్యనారాయణ,గంగిశెట్టి మహేష్,ఎల్లంకి ప్రదీప్, నరేంద్ర చారి నలుమాచు రాణి,ఎల్లంకి రజిత ,సరోజ,జిల్లా కరుణ, హరిణి, కైలాస రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించాలి

**సూర్య, హుజురాబాద్**



ఎంతో ముఖ్యమైన విద్యారంగానికి రాష్ట్రంలో మంత్రి లేకపోవడం విద్యారంగం నాశనం అయిపోయిందని వెంటనే ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా గాడి తప్పిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్యం పై ఉన్న శ్రద్ధ విద్యపై లేదని అన్నారు విద్యా శాఖ మంత్రి లేకపోవడం వల్ల నిర్ణయాలు జరగడంలేదని వెంటనే ప్రభుత్వం విద్యా శాఖకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఒక మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## కార్యకర్తల కోసం ....మళ్లీ వస్తా...!

**– కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి ఘన స్వాగతం**

**సూర్య, హుజురాబాద్**



బిజెపి గెలుపు కోసం అంకితభావంతో కృషిచేసిన కార్యకర్తలను కలుసుకోవడం కోసం మళ్లీ హుజురాబాద్ కు వస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా శుక్రవారం హుజురాబాద్ పట్టణానికి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కి బిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయనకు మంగళహారతులతో మహిళ కార్యకర్తలు స్వాగతం పలకగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఆయనకు శాలువాలు కప్పడానికి, బొకేలు ఇవ్వడానికి పోటీలు పడ్డారు. అందరితో ఫోటోలు దిగిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి బండి సంజయ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సీనియర్ బిజెపి నాయకులైన న్యాయవాది కేసరి శేషయ్య, కళ్లెపు సుధాకర్ రావు, కొమురవెల్లి సదానందం, మెరుగు రాజిరెడ్డి, రేణుకాదేవి, నిర్మల లతో ఆయన మాట్లాడారు. అనంతరం పార్టీ గెలుపు కోసం నిర్మాణం కోసం కష్టపడ్డ కార్యకర్తలను కలుసుకోవడానికి త్వరలోనే వస్తానని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ని సత్కరించారు. టపాకాయలు కాల్చి వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నియోజకవర్గంలోని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో జ్ఞాన కేంద్రం ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య మాట్లాడుతూ జ్ఞాన కేంద్రం ఒక పుస్తకబండాగారంగా ఉంటుందని, విజ్ఞాన కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు బి. సాంబశివరావు, సమాలోచన పత్రిక ఎడిటర్ డి. హనుమంతరావు, నాయకులు దాసరి రామస్వామి, మోహన్, వెంకటేష్, రాజనర్సు, స్వామి, భోగం రమేష్, వెంకన్న, దయాకర్, శ్యామ్, సదయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్‌లో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వర్ణకార సంఘం, బులియన్ మర్చంట్, విశ్వబ్రాహ్మణ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జయశంకర్ రాష్ట్రానికి, తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తొవిటి సదానంద చారి, కాసుల కిరణ్ కుమార్, కట్ట భాస్కరచారి, కొండపాక నరసింహాచారి, గుగ్గిళ్ళ రాజు, మునిగంటి నాగరాజు, పొన్నోజు సుధాకర్, కందుకూరి విశ్వ ప్రసాద్, రత్నాచారి, శ్రీరామోజు సత్యనారాయణ, విజయగిరి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల ప్రవేశం కోసం పోటీలు

**సూర్య, హుజురాబాద్**



2024 – 25వ విద్యా సంవత్సరం లో క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి లో ప్రవేశం కోసం ఈనెల 24, 25 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు హుజురాబాద్ మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి, ఎస్జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సొల్లు సారయ్య లు తెలిపారు. ప్రవేశం కోసం గత ఏడాది మూడవ తరగతి పరీక్ష పాస్ అయి ఉండాలని, అర్హులైన ఆసక్తి కలిగిన విద్యార్థులు ఎమ్మార్సీలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అర్హులైన విద్యార్థులు స్టడీ, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, ఇతర ధ్రువపత్రాలను తీసుకొనిరావాలని తెలిపారు.

## పర్యావరణ కోసం మొక్కలు నాటాలి

**సూర్య, హుజురాబాద్**



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని దానికోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని గోరక్ష ఫౌండేషన్ చైర్మన్ సామాజిక కార్యకర్త కేశెట్టి కుమార్ అన్నారు శుక్రవారం హుజురాబాద్ బస్టాండ్ సమీపంలో సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ ఆధ్వర్యంలోమొక్కలు నాటారు. మొక్కలు నాటాలని సంరక్షించాలని వేణుగోపాల్ కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కళ్లెపు సుధాకర్ రావు మెరుగు రాజిరెడ్డి కేసరి శేషయ్య కొమురవెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వెంకట్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



సామాజిక కార్యకర్త, సాఫ్ట్ వేర్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ జన్మదిన వేడుకలు శుక్రవారం హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఆయనతో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచారు. సబ్బని వెంకట్ కు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, పద్మశాలి సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, రాజలింగారెడ్డి, సలీం, సదానందం, చిలుకమారి శ్రీనివాస్, అర్జున్, రాజు, రవి, శేఖర్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శీను బాబులపై అసత్యపు ఆరోపణలను సహించేది లేదు

**-మంథనిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్న పుట్ట మధు**
**-మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, మండలాధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబులపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గురువారం రోజు మతిభ్రమించి మాట్లాడినటువంటి పుట్ట మధు వ్యవహార శైలి మార్చుకోవాలని చూచించారు. కాళేశ్వరం ఎస్సై భవాని సెన్ వ్యవహారం పై ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్రమైన విచారణ జరిపి ఆయనను వీధుల్లో నుంచి పూర్తిగా తొలగించడం జరిగింది. గతంలో ఆదిలాబాదులో పనిచేస్తున్న సమయంలో అక్కడి మహిళలతో లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు వ్యక్తిని నువ్వు నీ పార్టీ పెద్దలతో మాట్లాడి తనను కాటారం నుండి టూ టౌన్ ఎస్ఐగా నియమించుకున్నది వాస్తవం కాదా మీ ప్రభుత్వ హయాంలో జరిగినటువంటి లాయర్ దంపతుల హత్య కేసులో ఉన్నటువంటి ఎస్సైలు సీఐలను నేరెళ్ల ఘటనలో పాలుపంచుకున్న ఎస్సైలు సీఐలను కూడా ఆ రోజు మీరు మీ ప్రభుత్వంలో ఉండి సర్వీసు నుంచి తొలగించలేకపోగా మీకు అనుగుణంగా మార్చుకున్నది వాస్తవం కాదా శ్రీపాద రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారి ఇంట్లో ఉంటూ కమిషన్లకు కక్కుర్తి పడింది నువ్వు కాదా మంథనిలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి నీకు నిద్ర పట్టక మచ్చలేని మా నాయకులపై ప్రభుత్వంపై లేనిపోని అవాకులు చివాకులు పేలుస్తూ మరోసారి ప్రజల ముందు అబాసుపాలయ్యారని కక్ష రాజకీయాలకు తావులేకుండా మంథని ప్రాంతాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నటువంటి దుద్దిల్ల కుటుంబం పై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ మాట్లాడుతూ మీరు మాట్లాడినటువంటి ఓడేడు బ్రిడ్జి మీ హయాంలోనే కదా శంకుస్థాపన అయింది మరి ఎందుకు పూర్తి కాలేదని పుట్ట మధుకర్ ని ప్రశ్నించారు. మీరు కమిషన్లకు కక్కుర్తిపడి నాణ్యతలేని బ్రిడ్జను నిర్మించారని దానికి నిదర్శనం ఖమ్మంపల్లిలో నిర్మించినటువంటి బ్రిడ్జిపై రాడ్లు తెలుతున్నాయని, ఒడేడు బ్రిడ్జ మధ్యలోనే ఆగిపోయి గాలి వానకే కూలిపోతున్నాయని అన్నారు. మంథనిలో 10 ఏళ్ల అరాచక పాలన రౌడీ పాలన నడిస్తే దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రపంచ ప్రఖ్యాతిగాంచినటువంటి కొక్కకోలా కంపెనీని నియోజకవర్గంలో ఏర్పాటుకు చర్యలు తీసుకొని నియోజకవర్గ పరిధిలోని యువత పక్కదారి పట్టకూడదని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మంథని ప్రాంతాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తుంటే దీన్ని చూసి ఓర్వలేక పుట్ట మధుకర్ దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు. ఇకనైనా ఈ దిగజారుడు మాటలు మానుకొని మంథని ప్రాంత అభివృద్ధికి సహకరించాలని లేదంటే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు మరోసారి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మండల యూత్ అధ్యక్షుడు బియ్యని శివకుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమార్, కుక్కల చంద్రమౌళి, బోడ రత్నాకర్, ఆకోజ్ అశోక్, గాదం శ్రీనివాస్, తాటిపాముల శంకర్, సీనియర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుగ్రాసం దగ్ధం చేసిన దుండగులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రామయ్య పల్లి గ్రామంలో పెంద్రు నారాయణరెడ్డి అనే రైతుకు చెందిన 150 కట్టల పశుగ్రాసాన్ని రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో పూర్తిగా కాలిపోయింది. దాదాపు పది వేల వరకు నష్టం జరిగింది. వ్యక్తిగత కక్షలతో మూగజీవులకు చెందిన పశుగ్రాసాన్ని దగ్ధం చేయడం దారుణమని రైతు విచారణ వ్యక్తం చేశారు. దీనిపై రామగిరి పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా గంగమ్మకు బోనాలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని గంగమ్మకు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహిళలు బుధవారం బోనాలు తీసుకెళ్ళి బోనాల పండుగను ఘనంగా నిర్వహించి గంగమ్మకు నైవేద్యం సమర్పించారు. ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల్లతో సంఘ సభ్యులు,యువకులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ వర్షాలుసంమృద్ధిగా కురిసి పడి, పశు సంపదతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ గంగమ్మకు నైవేద్యం, ఓడి బియ్యం సమర్పించడం ఆనవాయితీగాజరు గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, యువకులు, మహిళలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ సేవ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో జీవన్ సేవ వెల్నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు వైద్య శిబిరంలో 200 మంది కి సేవలందించారు ఈ సందర్భంగా సంస్థ సి ఓ డాక్టర్ నాగనాథ్ ,డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఏ వ్యాధి అయినా ప్రాథమిక దశలో ఉన్నప్పుడే సరైన వైద్యం పొందాలని తద్వారా దాని నుండి తక్కువగా ఉపశమనం పొందుతారని అన్నారు ఈ సందర్భంగా దీర్ఘ కాలిక వ్యాధులైన షుగర్, బీపీ ,లివర్ సమస్యలు, పక్షవాతం వంటివ్యాధులకు సుజోక్ థెరఫీ మసాజ్ థెరపీ, ఆక్యుపెంచర్ నేచురోపతి విధానంతో వైద్యం చేసి మందులు అందించారు వీరి వెంట జీవనసేవ వెల్నెస్ గ్రూప్ టీం సభ్యులు జాన్, అనిల్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## బొగ్గు గనుల వేలాన్ని వెంటనే నిలిపివేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ఏఐటీయూసీ యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తూ ఆర్జీ-3 జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సింగరేణిలో బొగ్గు బ్లాక్ లను కనుగొనడానికి ఎక్స్ప్లోరేషన్ కు వేలకోట్ల రూపాయలు సింగరేణి యాజమాన్యం ఖర్చు చేసి బొగ్గు గనులను కనుగొంటే కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించకుండా వేలం వేయడాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిఎం కి మరియు అన్ని గనుల మేనేజర్లకు మెమోరాండాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీరావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి, డి.టి.రావు, గంగాధర్, వెంకట్ స్వామి, సంపత్, కుమార్, నరేష్, కెవిఎన్ రెడ్డి, బి.శ్రీనివాస్, నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణిలో కారుణ్య ఉద్యోగం ఒక వరం

**-కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత**
**-జీఎంలు నరేంద్ర, కొప్పుల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగం ఒక వరమని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్జీ-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేటెడ్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 23 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శుక్రవారం సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయం నందు ఆర్జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర రావు, ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.వెంకట రమణ, ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డీవైపీఎంలు గుర్రం శ్రీహరి, వడ్లకొండ సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం.. జీవితంలో యోగా ఒక భాగం

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ దీన్ని జీవితంలో ఒక భాగం చేసుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని కరీంనగర్ జ్యోతి నగర్ లోని మున్సిపల్ గ్రౌండ్లో శుక్రవారం ఉదయం జరిగిన యోగా కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రతినిధులు, బిజెపి కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ సర్వ వ్యాధుల నివారణకు యోగాన్ని పరిష్కార మార్గం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియా తో మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు. 2014 లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కోరిక మేరకు ఐక్య రాజ్య సమితిలో ప్రకటించిన తర్వాత దాదాపు 196 దేశాల్లో యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. శారీరక మానసి కొల్లాసానికి, అధ్యాత్మిక చింతనకు యోగా తప్పని సరని సమాజంలో అందరికీ అవగాహన వచ్చిందని తెలిపారు. ప్రతి రోజు అందరూ యోగా చేసిన తర్వాతనే బయటికి వెళ్లాలని సూచించారు. అన్ని అన్ని వ్యాధులకు పరిస్కారం యోగా, ఇది కేవలం ఆషామాషగా చెప్పడం లేదన్నారు. అనేక మంది దీని మీదా సర్వేలు చేసి స్పష్టం చేశారని వెల్లడించారు. చిన్న పెద్ద ముసలి అనే తేడా లేకుండా యోగా చేయడం చూస్తున్నామని పేర్కొన్నారు. మన శ్రేయస్సు తో పాటు సమాజ శ్రేయస్సు కోసం యోగా అనేది చక్కని పరిష్కార మార్గమని తెలిపారు. దేశ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో అందరు కూడా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ దుర్గమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్

**- పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలి**
**-మున్సిపల్ చైర్ పర్సన్ : రామతీర్థపు మాధవి**

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ దుర్గమ్మ బోనాల పండుగ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం తరఫున పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ కమీషనర్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ ముందుగా ముదిరాజ్‌కుల బాంధవులందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆనవాయితీలో భాగంగా పెద్దమ్మ దుర్గమ్మ అమ్మవార్లకు మున్సిపల్ పాలకవర్గం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని, వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సకాలంలో వర్షాలు కురిసి,పాడి పంట సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో క్షేమంగా ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవార్లకు బోనాలు తీసే సాంప్రదాయం ఆనాటి కాలం నుండి వస్తుందని ఈ సందర్భంగా ఆ అమ్మవార్ల దీవెనలు ఆశీస్సులు మనందరిపై ఉండి,చేసే పనులలో విజయాలు కలగాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ అమ్మవార్లను వేడుకొని,ఈ సందర్భంగా ప్రజలందరూ బోనాల పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అన్వేష్,వైస్ చైర్మన్ బింగి మహేష్,స్థానిక కౌన్సిలర్ మారం కుమార్, కౌన్సిలర్లు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,నాయకులు,ము దిరాజ్ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్య గిరేంద్ర స్వామిని దర్శించుకున్న కేంద్ర హెూం శాఖ సహాయమంత్రి

## - బండి సంజయ్ కుమార్‌కు ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**సూర్య శంకరపట్నం**

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పధానమంత్రి నరేంద్ర మోడీ రైతు పక్షపక్షపాతి రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందిస్తున్నామని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరా పట్నం మండలం తాడికల్ గ్రామంలో గల తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘం నూతన భవన ప్రారంభోత్సవానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సహకార సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండలానికి హెూంశాఖ సహాయ మంత్రి



హెూదాలో మొదటిసారి వచ్చిన బండి సంజయ్ కి బిజెపి పార్టీ శ్రేణులతో పాటు వివిధ శాఖల అధికారులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేశారు. కొత్తగట్టుగుట్టపై గల శ్రీ మత్స్య గిరిద్ర స్వామి దేవాలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు రైతులకు రుణాలను సకాలంలో అందజేయాలని, రైతులకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన పథకం ద్వారా రాయితీలపై వ్యవసాయ పనిముట్లను అందజేస్తూ రైతులకు గిట్టుబాటు ధర మద్దతు ధర పెంచి, రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. దేవుళ్ళ ఆశీస్సులతో , కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తనకు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంత్రివర్గంలో కేంద్ర హెూంశఖ సహాయ మంత్రి పదవి వచ్చిందని, నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటూ, సేవలందిస్తూ, తన గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని సంజయ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి, కే డి సి సి కరీంనగర్ సీఈవో సత్యనారాయణ రావు, తాసిల్దార్ జోగినపల్లి అనుపమ రావు, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, రూరల్ సీఐ కృష్ణ, కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, సంఘం డైరెక్టర్లు, ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, బిజెపి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ముస్కానీపేటలో మట్టి దందా పై తహసీల్దార్‌కు పిర్యాదు

**- అనుమతి వుందంటూ అక్రమంగా 15టిప్పర్ల ద్వారా మట్టి రవాణా**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని ముస్కానిపేట గ్రామ సమీపంలోని కొండయ్యకుంట లోనుండి అనుమతి లేకుండా అక్రమంగా గత రెండు రోజులుగా 15 టిప్పర్ల ద్వారా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని ఆర్ ఐ షఫీ కి మండల బిజెపి మాజీ అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి నేతృత్వంలో శుక్రవారం పిర్యాదు చేశారు. అనుమతి వుందాంటూ చెబుతూ అక్రమంగా కుంట లో నుండీ మట్టిని త్రవ్వి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు వెనకడబొమని తేల్చిచెప్పారు. ఆర్ ఐ షఫీ మాట్లాడుతూ విచారణ చేపట్టి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని వారితో అన్నారు. వారితో పాటు పలువురు గ్రామస్థులు, యువకులు వున్నారు.

## పెద్దమ్మ, దుర్గమ్మ అమ్మవారి సేవలో ఏనుగు మనోహర్ రెడ్డి

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని లాలపల్లెలో శుక్రవారం బద్ది పోచమ్మ వీధి ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా పెద్దమ్మ,దుర్గమ్మ అమ్మవార్లను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్ది పోచమ్మ వీధి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మీ రాజం,ఉపాధ్యక్షులు పండగ రాజు,లాల శ్రీకాంత్,మామిండ్ల రాములు,లాల జలపతి, రాజయ్య,దుర్గాప్రసాద్, మహేష్,విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటీని మంజూరు చేయించింది అప్పటి పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటీని మంజూరు చేయించింది, స్మార్ట్ సిటీ అభివృద్ధికి నిధులు తెచ్చింది కూడ ముమ్మడికి అప్పటి పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అనిబిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా పార్టీ మీడియా సెల్ మాజీ ఇంచార్జ్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ మంజూరులో కానీ కరీంనగర్ అభివృద్ధికి నిధులు తేవడం కానీ గత ఎంపి, ఇప్పటి కేంద్ర మంత్రి బండి సంజయ్ పాత్ర లేదు. నగర మేయర్ సునీల్ రావు గత ఐదు సంవత్సరాలుగా మాట్లాడుతూ స్మార్ట్ సిటీ తేవడంలో కానీ, కరీంనగర్ అభివృద్ధిలో కానీ బండి సంజయ్ పాత్ర లేదని మాట్లాడి ఇప్పుడు బండి సంజయ్ గారి ద్వారానే స్మార్ట్ సిటీ నిధులు తెచ్చాడాని మేయర్ సునీల్ రావు అన్నడం వారి రాజకీయ దివాలకోరుతనికి నిదర్శనం అని అన్నారు. స్మార్ట్ సిటీ నిధులు బండి సంజయ్ ద్వారా వచ్చాయి అని మేయర్ సునీల్ రావు గ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొందరు బిజెపి ప్రజా ప్రతినిధులతో లోపయకారి ఒప్పందం చేసుకోని వారి స్వలాభం కోసం స్మార్ట్ సిటీలో బండి సంజయ్ ద్వారానే అభివృద్ధి సాధ్యం అయిందని వారు మాట్లాడుతున్నారు ఇది ముమ్మడికి వారు ఉన్న పార్టీని వెన్నుపోటు పొడవడంతో సమానమని అన్నారు. బండి సంజయ్ మీరు రెండవ సారి కరీంనగర్ ఎంపిగా గెలిచానారు కేంద్ర మంత్రి కూడ అయినారు కనీసం ఇప్పటికైనా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చెయ్యాలని కోరుతున్నామని అన్నారు.

## మన్నెంపల్లిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండ లం మన్నెంపల్లి గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భం గా గ్రామపంచాయతీ ఎన్ ఆర్ ఈజి ఎస్ వచర్స్, తొ టీచర్ మహేందర్ చే యోగ, ధ్యానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్, నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్, ఎన్ ఆర్ ఈజీఎస్ జె ఇ హరీష్ వారు మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ యోగ దినోత్సవము సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ యోగ వల్ల ఆరోగ్యంబాగా ఉంటుంది.

## వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మం డల కేంద్రంలో గల వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో శుక్రవారం రోజున జాతీయ సేవా పథకం (Nss)ఆధ్వర్యంలో అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా ఆయన హాజరై ప్రస్తుత జీవన శైలిలో యోగా అండ్ మెడిటేషన్ యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని ,అలవర్చుకోవడం ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్ బి రామ్మోహన్ రెడ్డి విద్యార్థులచే పలు యోగ ఆసనాలు వేయించారు చివరగా కార్యక్రమాన్ని మెడిటేషన్ తో ముగించారు . ఈ కార్యక్రమానికి కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్లు వి వినోద్ ,సిహెచ్ ప్రకాష్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ సాయినాథ్ ,ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ కు చెందిన స్టేట్ టీచర్స్ కోఆర్డినేటర్ జి.అరుణ్ కుమార్ ,డిస్టిక్ టీచర్స్ కోఆర్డినేటర్ జే.రాజు ,వివిధ విభాగదిపతులు ,అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమ నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతర్జాతీయ యోగ దినొత్సవం సందర్భంగా కరీంనగర్ కమిష నరేట్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నం దు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారంనాడు కరీం నగర్ పోలీసులు యోగ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 100 మంది పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యోగ చేయడం వలన కలిగే ప్రయోజనాలను సిబ్బందికి తెలిపారు. మానసికంగా వుండే ఒత్తిళ్లను అధిగమించి, ఆరోగ్యంగా ఉండేందుకు యోగాసనాలు ఎంతో దోహదపడతాయన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగం నిర్వహించాలంటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా అవసరమన్నారు. కావున సిబ్బంది అందరూ యోగా ను ఈ ఒక్క రోజు మాత్రమే చేయడం కాకుండా ప్రతిరోజు దినచర్యలో భాగంగా చేర్చుకుని సాధన చేయాలని , అందువల్ల మానసికంగా వుండే ఒత్తిళ్లను అధిగమించి, మానసిక ఆరోగ్యం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లైన రజినీకాంత్, కుమారస్వామి , శ్రీధర్ రెడ్డి , సురేష్ లు, ఆర్ట్ అఫ్ లివింగ్ సంస్థ కు చెందిన గంగిశెట్టి అరుణ్ కుమార్, రాజు , సరస్వతి , మరియు కరీంనగర్ జిల్లా బాడీ బిల్డింగ్ సెక్రెటరీ శ్రీపతి దామోదర్లతో ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..

**సూర్య బోయినపల్లి**

భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది, ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కూడా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము రైతు ప్రభుత్వం అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు రైతులకు అనేక సంక్షేమ పథకాలు చేయడం జరుగుతుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు,బిజెపి మండల కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమీరిశెట్టి గంగయ్య, దళిత మోర్చ మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్,బిజెపి మండల ఉపాధ్యక్షులు మారం ఉపేందర్, పాలోజి రాజేంద్రప్రసాద్, అన్నమల్ల మోహన్ బాబు, కొండం శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజూరి కిరణ్,రాజేశం,కళ్యాణం అనిల్, ఓటరికారి లక్ష్మీరాజ్యం, శ్రావణ పెల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్, బూత్ అధ్యక్షులు బుర్ర ప్రదీప్, ఎడపల్లి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన గ్రంథాల యాన్ని ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ పక్కన ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు న్యూస్ పేపర్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. కలెక్టరేట్, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, తదితరులు పాల్గొన్నారు.